రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## ప్రజావాణిలో వినతులను సత్వరమే పరిష్కరించాలి

- డిఆర్ఓ లింగ్యానాయక్



.మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి వినతులను స్వీకరించిన డిఆర్ఓ లింగ్యానాయక్, డిఆర్డిఓ పద్మజారాణి, తదితరులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి అక్టోబరు 17, ప్రభాతవార్త**

ప్రజావాణిలో వచ్చిన వినతులను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత జిల్లా అధికారులకు మేడ్చల్ జిల్లా రెవెన్యూ అధికారి లింగ్యానాయక్ సూచించారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమం జరిగింది. దీనిలో ప్రజల నుంచి 41ధరఖాస్తులు (వినతులు) అందినట్లు పేర్కొన్నారు. ప్రజల నుంచి వచ్చిన వినతులను, విజ్ఞప్తులను పెండింగ్‌లో పెట్టకుండ వెంటనే పరిశీలించి పరిష్కరించాలని డిఆర్ఓ సూచించారు. డిఆర్ఓ లింగ్యానాయక్, డిఆర్డిఓ పద్మజారాణి ప్రజావాణి కార్యక్రమం లో ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ప్రజల నుంచి వాటికి అధికారుల స్పందన ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు జిల్లా వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలు చేస్తే కఠిన చర్యలు: ఆర్ఐ

**ఘట్‌కేసర్, అక్టోబర్ 17, ప్రభాతవార్త:**

ప్రభుత్వభూమిలో అక్రమ నిర్మాణాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఘట్‌కేసర్ గిర్దావర్ అలేఖ్య హెచ్చరించారు. ఘట్‌కేసర్ మండలం కొండాపూర్‌లోని ప్రభుత వ్యభూమి సర్వేనంబర్ 257లో అక్రమంగా నిర్మిస్తున్న రెండు ఇండ్లను రెవెన్యూ సిబ్బంది కూల్చీవేశారు. ప్రభుత్వస్థలంలో కొందరు నాయకుల ప్రోత్సహంతో అక్రమ కట్టడాలు జరుగుతున్నాయని స్థానికులు ఫిర్యాదు చేయడంతో ఘట్‌కేసర్ తహాశీల్దార్ విజయలక్ష్మి చర్యలకు ఆదేశించారు. ఈమేరకు గిర్దావర్ అలేఖ్య, విఆర్ఏలు చేరుకొని జేసీబీతో అక్రమ కట్టడాలను కూల్చీవేశారు. ప్రభుత్వభూములలో అక్రమ కట్టడాలను ప్రోత్సహించేవారిపై, నిర్మించేవారిపై కఠిన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు.



కొండాపూర్‌లోని ప్రభుత్వభూమిలో అక్రమ నిర్మాణాలను కూల్చీవేసిన దృశ్యం

## మంత్రి హరీష్ రావును కలిసిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



**తలకొండపల్లి అక్టోబర్17,ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్రంలో గొర్రెల కాపరులకు రెండో విడత గొర్రెల యూనిట్లు కొనుగోలు చేయడానికి సుమారు 600కోట్ల రూపాయలను ముఖ్యమంత్రి కెసిఆర్ ద్వారా ఆమోదింప చేసి మంజూరు చేయించిన మంత్రి హరీష్ రావును ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ కలిసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....ఒక్కొక్క యూనిట్‌కు 43వేలు మిగతా డబ్బు రూ.1లక్ష 32వేల పూర్తి సబ్సిడితో రూ.3లక్షల 60వేల మందికి 20 గొర్రెలు ,1 పొట్టేలు వారే కొనుగోలు చేసుకునే విధంగా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడం అభినందనియమని ఈ అవకాశాన్ని యాదవులు,కురుమలు ఉపయోగించుకుని ఆర్థికంగా బలపడాలని సూచించారు.

# రైతుబంధు కోసం ఉద్యమించిన బెన్నూర్ రైతులు

**-కోర్టు వ్యవహారం అంటూ చేతులెత్తేసిన అధికార యంత్రాంగం**

**-యాలాల తహసీల్దార్ కార్యాలయం ముందు రెండు గ్రామాల రైతుల ఆందోళన**

**యాలాల అక్టోబరు 17,ప్రభాతవార్త :**

కోర్టు కేసులంటూ ప్రభుత్వం అందిస్తున్న రైతుబంధు,రైతు భీమాతో పాటు ఇతర సబ్సిడీలకు కోత విధించిన రెవెన్యూ అధికారుల తీరుకు వ్యతిరేకంగా సోమవారం యాలాల మండలం బెన్నూర్, ముకుందాపూర్ గ్రామాల రైతులు ఉద్యమించారు.యాలాల తహసీల్దార్ కార్యాలయం ముందు ఆయా గ్రామాల రైతులు మూకుమ్మడిగా ధర్నా చేపట్టారు.ఎప్పటినుంచో సాగు చేసుకుంటూ ఉన్న తమ పట్టా భూములపై లేని పోని అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ కోర్టుకెళ్లిన వ్యవహారంపై పూర్తి స్థాయి విచారణ చేపట్టి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.1972 సంవత్సరంలో బెన్నూర్,ముకుందాపూర్ గ్రామాలకు చెందిన సుమారు 159 మంది రైతులు సర్వే నంబరు 70లో వ్యవసాయ భూమి కొనుగోలు చేసి సాగు చేస్తున్నారు. భూమికి సంబంధించిన అన్ని యాజమాన్యహక్కులు పొంది ఉన్నారు. అయితే ఇట్టి భూమిపై తమకే హక్కు ఉందని గ్రామానికి చెందిన శరణుభూపాల్ అనే వ్యక్తి కోర్టును ఆశ్రయించారు.దీంతో ఎప్పటినుంచో కాస్తులో ఉన్న ఈ రైతులు అయోమయానికి గురవుతున్నారు.ఇదే క్రమంలో సదరు రైతులకు ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని సబ్సిడీలను రెవెన్యూ అధికారలు నిలిపి వేశారు.దీంతో తమకు న్యాయం చేయాలంటూ ఆ రెండు గ్రామాల రైతులు నిరసనబాట



తహసీల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేస్తున్న రైతులు

పట్టారు.వంద ఏళ్లపైబడి నుంచి భూముల్లో కాస్తు చేసుకుంటూ ఉన్న తమకు కావాలని కొంతమంది కోర్టు ఆశ్రయించి ఇబ్బందులకు గురి చేస్తున్నారనివారు మండిపడ్డారు.కోర్టు వ్యవహారం అంటూ రెవెన్యూ అధికారులు తమ గోడు పట్టించుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ వ్యవహారంలో యాలాలమండల తహశీల్దార్ కార్యాలయ అధికారులు అత్యుత్సాహం చూపుతూ తమకు రావల్సిన రైతు బంధుతో పాటు ఇతర సబ్సిడీలను నిలిపివేయడం సబబు కాదన్నారు.తమ గోడు పట్టించుకోని అధికారులపై చర్యలు తీసుకునేంతవరకూ పోరాటం చేస్తామని వారు హెచ్చరించారు.ఈ రైతుల భూ వ్యవమారం కోర్టులోఉన్నదునే ప్రభుత్వ సబ్సిడీలతో పాటు ఇతర క్రయ విక్రయాలు కొనసాగడం లేదని రెవెన్యూ అధికారులు పేర్కొంటున్నారు.తమకు న్యాయం చేయాలనిరైతులు డిమాండ్ చేస్తున్నారు.ధరణిలో ఎలాంటి అభ్యంతరాలు లేకుండా క్రయ విక్రయాలు జరిగేలా చూడాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. అధికరాలు స్పందించకపోతే కలెక్టర్ కార్యాలయం ముదంఢ మూకుమ్మడిగా ఆందోళన చేస్తామని రైతులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రైతులు గురురాజ్ జోషీ,శరణుభూపాల్ బలిజ ,పటేల్‌రెడ్డి సర్పంచు. లక్ష్మణ్‌నాయక్,రాజు,లాలప్ప,నర్సింహా,శ్రీనివాస్,వెంకటయ్య,రాములు,అంబరప్ప,నర్సిరెడ్డి,కుల సంఘాల నాయకలు మల్కయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు శ్రీరేణుకా ఎల్లమ్మ కళ్యాణోత్సవం

**-రేపు సామూహిక బోనాలు..**

**ఫలహారం బండి ఊరేగింపు**

**శామీర్‌పేట, అక్టోబరు 17, ప్రభాతవార్త**

శామీర్‌పేటలోని శ్రీరేణుకా ఎల్లమ్మ దేవాలయం 5వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం ఆలయంలో అమ్మవారి కల్యాణోత్సవం, బుధవారం రోజున బోనాలు, ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమం నిర్వహిస్తున్నారు. శ్రీరేణుకా ఎల్లమ్మ పండుగ సందర్భంగ సోమవారం శామీర్‌పేటలోని గ్రామ బొడ్రాయి, గ్రామ దేవతలకు ఒడి బియ్యం, బోనాలు సమర్పించే కార్యక్రమాన్ని నిర్వహించారు. శామర్‌పేట గ్రామ గౌడ సంఘం వారి ఆధ్వర్యంలో శ్రీరేణుక ఎల్లమ్మ పండుగ జరుగుతుంది. గ్రామ ప్రజలు, భక్తులు భారీ సంఖ్యలో విచ్చేసి పాల్గొని అమ్మవారిని దర్శించుకోవాలని నిర్వాహకులు సూచించారు. అయితే మంగళవారం కల్యాణం, బుధవారం బోనాలు, ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమాలు జరగనున్నట్లు తెలిపారు. మూడు రోజుల నుంచి శ్రీరేణుకా ఎల్లమ్మ అమ్మవారి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఒగ్గు కళాకారులతోనూ పూజలు, కథలు నిర్వహిస్తున్నారు. దీనికి సంబంధించి శామీర్‌పేట గౌడ సంఘం వారు గ్రామ ప్రజల చేయూతతో కార్యక్రమాల నిర్వాహణకు అన్ని ఏర్పాట్లు చేశారు.



శామీర్‌పేటలోని శ్రీరేణుకా ఎల్లమ్మ వారి ఆలయం పూజలు జరుగుతున్న దృశ్యం

## పోలీసులపైనే తిరగబడ్డ దొంగ .!

**- చాకచక్యంగా పట్టుకున్న పోలీసులు**

**తాండూరు, అక్టోబరు 17, ప్రభాతవార్త :**

పోలీసులపైనే ఓ దొంగ తిరగబడ్డాడు. పోలీసులపై కత్తితో బెదిరింపులకు పాల్పడుతూ.. తప్పించుకునేందకు విఫలప్రయత్నం చేశాడు. పోలీసులు సాహసంతో చాకచక్యంగా దొంగను పట్టుకొని పోలీస్టేషన్‌కు తరలించారు. ఈ సంఘటన వికారాబాద్ జిల్లా తాండూరులో చోటుచేసుకుంది. గత కొంత కాలంగా తాండూరుతో పాటు పరిసర ప్రాంతాలలో ఇరానీ దొంగల మూఠా గ్యాంగ్ బ్యాంకులను టార్గెట్ చేస్తూ.. బ్యాంకులో నుండి తమ అవసరాలకు నగదును తీసుకువెళ్తున్న ఖాతాదారులను నమ్మించి, మాయ మాటలతో మభ్యపెట్టి వారి వద్ద నుండి డబ్బులను తస్కరించి కనిపించకుండా తప్పించుకుపోయేవారు. గత రెండు వారాల క్రితం తాండూరు పట్టణంలోని షావుకార్‌పేట్ ఎస్‌బీఐ బ్యాంకులో డబ్బులు డ్రా చేసిన వ్యక్తికి ఓ దొంగ టోకరా పెట్టాడు. బ్యాంకు అధికారులు దొంగనోట్లు ఇస్తారు.. డబ్బులు లెక్కించుకొని మార్చుకో అంటూ.. మాయమాటలు కలిపి సదరు వ్యక్తి డబ్బులు లెక్కిస్తుండగా రూ.7500 దోచుకొని పారిపోయాడు. బాధితుడు తేరుకునేలోపు బయట ఉన్న మరో వ్యక్తితో కలిసి బైక్‌పై పరారయ్యాడు. పోలీసులు ఇరానీ గ్యాంగ్‌కు సంబంధించిన దొంగనే అంటూ అనుమానం వ్యక్తం చేశారు. అయితే, పోలీసులు బ్యాంకుల వద్ద నిఘా పెంచారు. సోమవారం తాండూరు పట్టణంలోని శాంతుమహాల్ టాకీస్ పక్కన ఉన్న ఎస్‌బీఐ ఏడీబీ బ్యాంకులోకి ఇరనీ గ్యాంగ్ మూఠాకు చెందిన ఓ దొంగ ఖాతాదారుల నుండి డబ్బులు దొంగిలించేందకు వచ్చాడు. అయితే, పోలీసులు అనుమానంతో దొంగను పట్టుకోవాలని ముందుగానే పథకం వేసుకున్నారు. పోలీసులు సాహసంతో దొంగను పట్టుకునే ప్రయత్నంలో ఆ దొంగ తన వద్ద ఉన్న కత్తితో పోలీసులనే బెదిరించి దాడి చేసేందకు యత్నించాడు. వెంటనే పోలీసులు తేరుకొని సాహసంతో దొంగను పట్టుకొని పోలీస్టేషన్‌కు తరలించారు. మరోవైపు పోలీసులు దొంగను పట్టుకునేందుకు చేసిన సాహసాన్ని అక్కడ ఉన్న స్థానికులు అభినందించారు.

## మచన్‌పల్లి గ్రామ సమస్యలను పరిష్కరించాలి

**షాబాద్, అక్టోబర్ 17, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని మాచన్‌పల్లి గ్రామ సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గ్రామస్థులు సోమవారం ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ.... ప్రధాన రోడ్డు నుండి గ్రామంలోనికి రావాలంటే గుంతలు పడి నడవలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. వాహనదారులు చాలా మంది కిందపడి గాయాలపాలైన సంఘటనలు ఉన్నాయన్నారు. అదేవిధంగా గ్రామంలో అండర్ డ్రైనేజీ లేక ఎక్కడి మురుగు అక్కడే ఉండి రోగాలబారిన పడుతున్నామన్నారు. గ్రామంలో గత 10 సంవత్సరాలుగా ఎటువంటి అభివృద్ధి పనులు జరగలేదని ఆవేధన వ్యక్తం చేశారు. ఒకసారి మా గ్రామాన్ని సందర్శించి గ్రామ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో గ్రామస్థులు కుమార్, గిరిష్, రాజశేఖర్, నరేష్ గౌడ్, నరేందర్, సత్యనారాయణ, వెంకటయ్య, విఠల్, నర్సింలు, శ్రీశైలం తదితరులు ఉన్నారు.



జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద మాచన్‌పల్లి గ్రామస్థులు

## రాహుల్ జోడో పాదయాత్రకు సర్వంసిద్ధం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

**- రాహుల్ పాదయాత్ర వాల్‌పోస్టర్ విడుదల**

**షాద్‌నగర్, అక్టోబర్ 17, (ప్రభాతవార్త) :**

కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ భారత్ జోడో పాదయాత్రకు షాద్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ వీర్లపల్లి శంకర్ ఆద్వర్యంలో కాంగ్రెస్‌నాయకులు సర్వం సిద్ధం అవుతున్నారు. సోమవారం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని చిల్కమర్రి గ్రామ సమీపంలో రాహుల్ గాంధీ రాత్రి బస చేసేందుకు తగిన ఏర్పాట్లను కాంగ్రెస్‌నాయకులు స్థలాన్ని పరిశీలించి డోజర్ల సహాయంతో చదును చేయించారు. ఈసందర్భంగా రాహుల్ పాదయాత్రకు సంబంధించిన వాల్ పోస్టర్లను కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చెన్నయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ... రాహుల్ పాదయాత్రకు కోసం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఎంతగానో ఎదురుచుస్తున్నారని, ఎవరూ ఊహించని విధంగా పాదయాత్రను విజయవంతం చేస్తామని వారు పేర్కొన్నారు. షాద్‌నగర్, నందిగామ, కొత్తూరు మీదుగా పాతజాతీయ రహదారిపై సాగే రాహుల్ గాంధీ పాదయాత్రలో నియోజకవర్గంలోని ప్రతి పార్టీ కార్యకర్త, నాయకులు, పార్టీ అభిమానులు అధిక సంఖ్యలోపాల్గొంటారని వారు తెలిపారు.



స్థలాన్ని చదును చేయిస్తున్న కాంగ్రెస్ నాయకులు



వాల్ పోస్టర్‌ను విడుదల చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ టీపీసీసీ సభ్యుడు బాబర్‌ఖాన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్‌రాజ్‌గౌడ్, యువనేత అందెమోహాన్, రఘు, శ్రీధర్, మధురపూర్ పుల్లారెడ్డి, గోపాల్, సీతారాం, ఆశోక్, నరసింహా, సుమన్‌నాయక్, ప్రదీప్, కిట్టు తదితరులు పాల్గొన్నారు.

## రామ లింగేశ్వర స్వామిని దర్శించుకున్న మంత్రి మల్లారెడ్డి



**కీసర అక్టోబర్17,ప్రభాతవార్త :**

ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తే అంత మంచి జరుగుతుందని మంత్రి మల్లారెడ్డి పేర్కొన్నారు. సోమవారం కీసర రామ లింగేశ్వరా స్వామిని మంత్రి మల్లారెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం కీసర గుట్ట ట్రస్ట్ బోర్డు కమిటిని 6నెలలు రెన్యూవల్ చేసినందుకు మంత్రి మల్లారెడ్డికి కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కీసర గుట్ట చైర్మన్ ఉమాపతి శర్మ,జిల్లా వైస్ చైర్మన్ బెస్త వెంకటేష్,కీసర ఎంపిపి ఇందిరా లక్ష్మీనారాయణ,టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు జలల్‌పురం సుధాకర్ రెడ్డి,సర్పంచ్ నాయకపు మాధూరి వెంకటేష్,ట్రస్ట్ బోర్డు మెంబర్స్ ,మండల నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## యాజమాన్య పద్ధతులతో పత్తి మంచి దిగుబడి

**-వ్యవసాయ అధికారి రాగమ్మ**

**మొయినాబాద్, అక్టోబర్ 17, ప్రభాతవార్త :**

యాజమాన్య పద్ధతులను పాటించి నివారణ చర్యలు చేపడితే పత్తి పంటను మంచి దిగుబడిని పోందవచ్చని మండల వ్యవసాయ అధికారిణి రాగమ్మ తెలిపారు, సోమవారం మండలంలోని కేతిరెడ్డి పల్లి గ్రామంలో రైతువేసిన పత్తి పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారిణి రాగమ్మ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుతం 100 రోజుల నుండి 105 రోజుల దశలో పత్తి పంటలు ఉన్నాయని గూలబి రంగు పురుగ పత్తి చెట్లపైప పూ మొగ్గల పైన రక్షకపత్రాలపైన గ్రుడ్లును విడివిగా పెడుతుందని చిన్న చిన్న లార్వాలు కాయపై కనిపించనంత చిన్న మోగ్గలోనిక తోలుచుకోనిపోయి లోనికి ప్రవేశించి గింజలను తింటు దూదిని బాగ నష్ట పరుస్తుందన్నారు, నివారణకోరకు ఎకరానికి 8 లింగాకర్తక బుట్టలను ప్రతి ఒక్క రైతు అమర్చుకోవాలిలన్నారు, దఫాగ ధయోడికార్స్1.5గ్రాములు లేదా క్వినాల్ ఫాస్ 2మిలీ ప్రోఫేనోసాస్ లాంటి రసాయన చర్యలతె పిచికారి చేస్తే తెగులనుండి తప్పించుకోనే మార్గం ఉందన్నారు, లీటరు నీటికి నీటిలో కరగే గంధకం 3 గ్రాములు లేదా కార్బండిజమ్ 1 గ్రాం కలిపి పిచికారి చేయాలి ఉధృతి అధికంగా ఉంటే లీటరు నీటికి హేక్సాకోనజోల్ 2 మిటి లేదా టెబుకోనోజల్ మరియు ట్రైప్లోక్సిస్ట్రబిన్0.6 గ్రాములు పిచికారి చుసుకోవాలని తెలిపారు, రసాయచర్యల కోరకు వ్యవసాయ అధికారుల వద్ద సమాచారం తీసుకోవాల్సిందిగా కోరారు, ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి రాగమ్మ రైతులు తధితరులు పాల్గోన్నారు.



## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత



చెక్కును అందజేస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ దీపిక నర్సింహారెడ్డి

**మేడ్చల్, అక్టోబర్ 17. ప్రభాతవార్త :** మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని 4వ వార్డుకు చెందిన మంజులకు రూ. 10 వేల ముఖ్యమంత్రి సహాయనిధి మంజూరయ్యింది. ఈ చెక్కును సోమవారం మేడ్చల్ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ దీపిక నర్సింహారెడ్డి, వార్డు కౌన్సిలర్ గణేషులు లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అహ్మద్ సఫీఉల్లా, పట్టణ మాజి ఉప సర్పంచ్ నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### అక్రమ కట్టడాలకు మున్సిపాలిటీ కమిషనర్ నోటీసులు జారీ

**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 17, ప్రభాతవార్త:** ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోని అక్రమ కట్టాడాలకు మున్సిపాలిటీ కమీషనర్ యూసుఫ్ సోమవారం నోటీసులు జారీ చేశారు.మున్సిపాలిటీ పరిధిలోని అనుమతులు లేకుండ నిర్మిస్తున్న ఖానాపూర్ గ్రామానికి చెందిన నయిముదిన్‌కు,శేరిగూడ గ్రామానికి చెందిన ప్రభాకర్ రెడ్డి,లోకేష్ రెడ్డిలకు తన సిబ్బందిచేత నోటీసులు అందజేశారు.వీరిపై చట్టరిత్య చర్యలు తీసుకుటామని తెలిపారు.



అనుమతులు లేకుడా నిర్మాణాలు చేపడుతున్న భవనానికి నోటీసులు అందజేస్తున్న ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ సిబ్బంది

## పీసీసీ డెలిగెట్‌గా తొలగించినందుకు కాంగ్రెస్ పార్టీకీ రాజీనామా

**-జడ్పిటిసి ధారాసింగ్**

**పెద్దేముల్, అక్టోబరు 17, ప్రభాతవార్త:**

తనకు తెలియకుండా పీసీసీ డెలిగెట్ పదవి భాధ్యతల నుంచి కాంగ్రెస్ అధిష్టానం తొలగించినందుకు ఆ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు పెద్దేముల్ జడ్‌పిటిసి ధారాసింగ్ అన్నారు. ఈ సందర్భంగా ధారాసింగ్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా కాంగ్రెస్‌పార్టీలో ఉంటు వివిధ పదవులతో పాటు ప్రజలకు తనవంతు సేవలందించాలని అన్నారు. పార్టీలో ఉండి వార్డు మెంబర్‌గా, యంపిపిగా,జిల్లా డైరెక్టర్‌గా, పెద్దేముల్ సోసైటి చైర్మెన్‌గా, రెండు దపాలుగా జడ్‌పిటిసి పదవులు చేపట్టి కాంగ్రెస్ పార్టీని ముందుకు నడిపించానని అన్నారు. అంతేగాకుండా పెద్దేముల్ సర్పంచ్‌గా తన భార్య తారాబాయి కొనసాగారని గుర్తుచేశారు. పార్టీ అధికారంలో ఉన్న, ప్రతిపక్షంలో ఉన్న పార్టీని మాత్రం వీడలేనని అన్నారు. గత 12 సంవత్సరాలుగా పీసీసీ డెలిగెట్‌గా కాంగ్రెస్‌పార్టీలో పదవి కొనసాగుతుండగా తనకు తెలియకుండా పార్టీ బాధ్యతల నుంచి ఏలా తొలగించారని ప్రశ్నించారు. ఇట్టి విషయమై పలువురు నాయకులకు అడిగిన సరైన సమాదానం ఇవ్వలేదని ఆవేదన వ్యక్తంచేశారు. తన రాజీనామా పత్రాన్ని గాంధి భవన్‌లో కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షుడు రామ్మోహన్‌రెడ్డికి అందజేసినట్లు తెలిపారు. మునుముందు భవిషత్ కార్యాచరణను తన అనుచరులతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటానని వెల్లడించారు.

# చెత్త కుప్పలో మందు గోలీలు

**-కాలం చెల్లకముందే చెత్తకుప్పలో మందు డబ్బాలు**

**బషీరాబాద్, అక్టోబర్ 17,ప్రభాతవార్త:**

రోగులకు అందించాల్సిన మందులు డంపింగ్ యార్డులో దర్శనమిస్తున్నాయి, కాలం చెల్లిన మందులకన్న కాలం చెల్లని మందులే ఎక్కువగా కంపోస్ట్ షెడ్‌లో కుప్పలు తెప్పలుగా పడేసిన సంఘటన వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండల పరిధిలోని జలాల్‌పూర్ కంపోస్ట్‌షెడ్‌లో వెలుగు చూసింది, ప్రభుత్వం సరఫరా చేస్తున్న మందులు రోగులకు ఇవ్వకుండా ఇలా కంపోస్ట్ షెడ్‌లో పడేసిన సంఘటన సోమవారం వెలుగు చూసింది. గర్భిణీలకు, రోగులకు అందాల్సిన మందులు,సిరంజీలు ఓఆర్ఎస్ పౌడర్ పాకెట్లు కంపోస్ట్ షెడ్‌లో దర్శనమిచ్చాయి. రోగులకు మందులు అందించకుండా వృథాగా పారెయడంతో ఎఎన్ఎమ్ తీరుపై గ్రామస్థులు మండిపడుతున్నారు. దీనిపై ఉన్నతాధికారులు స్పందించిచర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ విషయమై సంబందిత అధికారులకు వివరణ కోరగా ప్రయత్నము చేయగా అధికారులు స్పందించలేదు.



చెత్తకుప్పలో దర్శనమిస్తున్న మందులు

## జర్నలిస్టుల ఆరోగ్య భద్రతకు అండగా ఉంటా

-మేడ్చల్ జిల్లా డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేసిన జిల్లా టియుడబ్ల్యుజె-ఐజెయు జిల్లా జర్నలిస్టులు కలిసి వినతిపత్రం అందజేసిన దృశ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి అక్టోబరు 17, ప్రభాతవార్త**

జిల్లాలోని జర్నలిస్టుల ఆరోగ్య భద్రత విషయంలో తాను ఎపుడు అండగా ఉంటానని మేడ్చల్ జిల్లా డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని డిఎంఅండ్‌హెచ్‌ఓను కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం మేడ్చల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్‌ను జర్నలిస్టులు కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగ డిఎంఅండ్‌హెచ్ డాక్టర్ పుట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలోని జర్నలిస్టులకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సదుపాయాలు అందించటమే కాకుండ వైద్య ఖర్చులలో కూడ రాయితీలను ఇచ్చేలా కృషి చేస్తానన్నారు. జిల్లా వ్యాప్తంగ ఉన్న జర్నలిస్టులకు ప్రభుత్వం నిర్వహిస్తున్న 63రకాల వైద్య పరీక్షలను నిర్వహించేందుకు ప్రత్యేక శిబిరాలను ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేస్తానని అన్నారు. మండలాల వారీగ ఈ శిబిరాల ఏర్పాటుకు జర్నలిస్టు యూనియన్ కృషి చేయాలని సూచించారు. జిల్లా యూనియన్ అధ్యక్షులు గడ్డమీది బాల్‌రాజ్ మాట్లాడుతూ తమ విన్నపాన్ని మన్నించి జర్నలిస్టు ఆరోగ్య భద్రతకు కృషి చేస్తానని హామీ ఇచ్చి డిఎంఅండ్‌హెచ్‌ఓకు దన్యవాదాలు తెలిపారు. జిల్లాలోని జర్నలిస్టులకు వైద్య సేవలను అందించేందుకు ఎక్కడికక్కడ ఆసుపత్రుల యాజమాన్యాలను కూడ కలుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వెంకట్రామిరెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు టి.మల్లయ్య, జిల్లా ఉపాధ్యక్షులు రామకృష్ణ, కార్యనిర్వాహకకార్యదర్శులు రచ్చ శ్రీనివాస్, రవీందర్, ప్రసాద్, సంయుక్త కార్యదర్శులు వెంకట్‌రెడ్డి, రాజిరెడ్డి, జిల్లా స్టాఫ్ సీనియర్ జర్నలిస్టులు డి.కృష్ణ, బి.శ్రీరాములు, జిల్లా కమిటీ సభ్యులు బాల్‌రెడ్డి, జగదీశ్, శ్రీధర్, శేషారెడ్డి,పరమేశ్వర్‌రెడ్డి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డిడిఆర్‌కు సన్మానం



జిల్లా గ్రంథాలయ చైర్మన్ దర్గ దయాకర్‌రెడ్డిని సన్మానిస్తున్న మున్సిపల్ వైస్‌చైర్మన్ మాధవరెడ్డి తదితరులు

**ఘట్‌కేసర్, అక్టోబర్ 17, ప్రభాతవార్త:** మేడ్చల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా నియమితులైన దర్గ దయాకర్‌రెడ్డిని ఘట్‌కేసర్ మున్సిపల్ వైస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, కౌన్సిలర్లు సన్మానించారు. పీర్జాదీగూడ మున్సిపల్ కార్పొరేషన్ టిఆర్‌ఎస్‌పార్టీ అధ్యక్షులు-మాజీ ఉపసర్పంచ్ దర్గ దయాకర్‌రెడ్డిని ప్రభుత్వం ఇటీవల మేడ్చల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా నియమించింది. ఈసందర్భంగా జరిగిన సన్మాన అభినందన కార్యక్రమంలో ఘట్‌కేసర్ మున్సిపల్ వైస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డితో పాటు కౌన్సిలర్లు కొమ్మగోని రమాదేవి, బండారి అంజనేయులుగౌడ్, నా యకులు బొక్క విష్ణువర్ధన్‌రెడ్డి, ఎండి.సిరాజ్ తదితరులు శాలువాలతో దయాకర్‌రెడ్డిని సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు టై, బెల్టుల అందజేత



విద్యార్థులకు టై, బెల్టులను ప్రధానం చేస్తున్న నేతలు

**మేడ్చల్, అక్టోబర్ 17. ప్రభాతవార్త :** మేడ్చల్ మండల పరిధి నూతనకల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు మండల కో ఆప్షన్ మెంబర్ రుక్సానా యూనుస్ పాషా, ఉప సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో టై, బెల్టులను అందజేశారు. అదే విదంగా గ్రామనికి చెందిన మల్లేష్ యాదవ్ పాఠశాలకు సమయ సుచిక శబ్దవాణి పరికరాన్ని విరాళంగా అందజేశాడు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కవిత జీవన్‌కుమార్, సిపిసిఎస్ చైర్మన్ సురేష్‌రెడ్డి, ఎస్ఎంసి చైర్మన్ సురేష్‌చారి, వార్డు సభ్యులు పద్మారావు, రమాదేవి, నాయకుడు నర్సింగ్‌రావు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కొండయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తుర్కపల్లి సమీపంలో చోరీ కేసులో ఐదుగురి నిందితుల రిమాండ్

**శామీర్‌పేట, అక్టోబరు 17, ప్రభాతవార్త :** తుర్కపల్లి గ్రామ సమీపంలో ఇటీవల జరిగిన చోరీ కేసులో 5మంది నిందితులను శామీర్‌పేట పోలీసులు పట్టుకుని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. శామీర్‌పేట మండలంలోని తుర్కపల్లి సమీపం అచ్చాయపల్లి చౌరస్తా వద్ద శామీర్‌పేట సిఐ సుధీర్ కుమార్ ఆధ్వర్యంలో వాహన తనిఖీలు జరుపుతుండగ ఒక ఆటోలో 5మంది వ్యక్తులు అనుమానస్పద రీతిలో ఉండగ వారిని పిఎస్‌కు తరలించి విచారించారు. అయితే సుమారు 2లక్షల80వేల రూపాయల విలువ చేసే 28ఇనుప స్థంభాలను తుర్కపల్లిలో సమీపంలో దొంగతనం చేశామని 5మంది నిందితులు ఒప్పుకున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. దీంతో నిందితులుగ ఉన్న వ్యక్తులు సిద్దిపేట్ జిల్లా తుంకి బొల్లారంకు చెందిన మధు, భూమగౌడ్,ప్రవీణ్, చందన్, నాగేశ్‌లు అని వీరు దొంగతనానికి పాల్పడినందున వీరిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు పేర్కొన్నారు. శామీర్‌పేట పోలీస్ ఇన్స్‌పెక్టర్ సుధీర్‌కుమార్ పర్యవేక్షణలో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## దివ్యాంగురాలిని పెళ్లి చేసుకుని మొహం చాటేసిన యువకుడు

-పెళ్లి పేరుతో మోసం

**శంషాబాద్ అక్టోబర్17,ప్రభాతవార్త :** దివ్యాంగురాలుపై కన్నేశాడు ఓ కామాంధుడు ఆమెతో మాటామాటా కలిపాడు ప్రేమిస్తున్నానని వెంటపడ్డాడు. పెళ్లి కూడా చేసుకున్నారు. తరువాత మోహం చాటేశాడు. మోసపోయానని తెలుసుకున్న ఆమె తల్లిదండ్రులతో కలిసి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ దారుణమైన సంఘటన శంసాబాద్ ఆర్జిఐఎ పోలీస్‌స్టేషన్ పరిధి సాతంరాయిలో చోటు చేసుకుంది. బాధితురాలు తెలిపిన వివరాత ప్రకారం... సాతంరాయికి చెందిన హరీష చిన్నప్పడు పోలియో రావడంతో దివ్యంగురాలుగా మారింది. అయితే ఆమె శంసాబాద్‌లోని ప్రైవేట్ కాలేజీలో డిగ్రి రెండవ సంవత్సరం చదువుతుంది. అయితే ఆమె ఇంటర్మీడియట్ చదువుతుండగా తన అక్క వాళ్ల మరిది విష్ణు తనతో చనువు ఏర్పర్చుకుని ప్రేమ పేరుతో తన వెంటపడే వాడు కాలేజీకి సైతం తన బైక్‌పై ఎక్కించుకుని వెళ్లేవాడు. కొన్నాళ్లు గడిచిన తరువాత తనను పెళ్లి చేసుకోవాలని నిన్ను నేను చక్కగా చూసుకుంటానని మాయమాటలు చెప్పి సాతంరాయి వద్ద గల శ్రీరాములు వారి గుడిలో తాళి కట్టి పెళ్లి చేసుకున్నాడు. అయితే పెళ్లి చేసుకున్న ఆరు నెలల తరువాత మోహం చాటేసి ఫోన్ స్విచ్ ఆఫ్ పెట్టాడు. దీంతో హరీష తల్లిదండ్రులు విష్ణుని నిలదీశారు. కాని అతను పొంతనలేని సమాధానాలు చెప్పడం మొదలు పెట్టాడు. విషయాన్ని పెద్దల సమక్షంలో మాట్లాడితే ఆమె దివ్యాంగురాలు తనకు నచ్చడం లేదని మోహం చాటేశాడు. అయితే ఈ మధ్య విష్ణు మరో అమ్మాయితో వివాహం చేసుకున్నట్లు తెలిపింది. దీంతో అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఆశ్రయించి ఫీర్యాదు చేసింది. బాధితురాలు ఫిర్యాదు అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ప్రజలను మోసం చేయడానికే రాజీనామా డ్రామాలు

**బిజెపి పట్టణ అధ్యక్షుడు శంకర్‌గౌడ్**



మాట్లాడుతున్న బిజెపి నాయకులు

**రామాయంపేట, అక్టోబర్ 17, ప్రభాతవార్త:** అభివృద్ధి పేరుతో ప్రజలను మోసం చేయడానికే మున్సిపల్ పాలక వర్గం రాజీనామా డ్రామాలు ఆడుతున్నారని బిజెపి పట్టణ అద్యక్షుడు శంకర్‌గౌడ్ విమర్శించారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఇటీవల పత్రికలో, సోషల్ మీడియాలో పాలకవర్గం మూకుమ్మడి రాజీనామాలు, ప్రజలకోసం, అభివృద్ధి కోసం పదవీ త్యాగాలు చేస్తున్నామంటూ వచ్చిన వార్తలను స్వాగతిస్తున్నామన్నారు. కానీ పాలకవర్గ మీడియా సమావేశం ఏర్పాటు చేసి స్థానిక ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అభివృద్ధి నిధులను ఇవ్వడం లేదని, అందుకే ప్రజల పక్షాన పోరాడతామని బహిరంగా చెప్పాలని డిమాండ్ చేశారు. అభివృద్ధి అనే పేరుతో ప్రజలను మోసం చేస్తూ, పక్కదోవ పట్టిస్తున్నారన్నారు. సానుభూతికోసం డ్రామాలు ఆడుతున్నారని, వారి డ్రామాలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడి 9 సంవత్సరాలు కావస్తున్న పట్టణ అభివృద్ధి పూర్తిగా శూన్యమన్నారు. ఎమ్మెల్యే, జిల్లా మంత్రుల ముందు అభివృద్ధి కోసం మాట్లాడే ధైర్యం స్థానిక టీఆర్ఎస్ నాయకులకు లేదన్నారు. ఒకవేళ ఉంటే రామాయంపేటను రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించడంతో పాటు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, అభివృద్ధికి నిధులు మంజూరు చేయించాలన్నారు. లేదంటే రాజీనామాలకు సిద్దమై ప్రజల తరపున అభివృద్ధి సాధన కొరకు పార్టీలకతీతంగా ఉద్యమాలు చేయడానికి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి పోచమ్మల అశ్విని శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి నరేందర్‌చారి, మైనార్టి మోర్చా జహీర్, ఓబిసి మోర్చా అధ్యక్షుడు కార్తిక్, సీనియర్ నాయకులు చింతల శేఖర్, కిసాన్ మోర్చా బైరం సిద్దరాములు, సతీష్, అవినాష్, నిమ్మల స్వామి, బండిగిరితో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం

**కొల్చారం, అక్టోబర్17 ప్రభాతవార్త:** రైతుల సంక్షేమం కోసం ప్రధాన మంత్రి మోడీ ఎరువుల కొరత లేకుండా చేశారని, ప్రతి సంవత్సరం రైతుల ఖాతాల్లో 6 వేల రూపాయలను జమ చేస్తున్నారని కొల్చారం మండల బీజేపీ అధ్యక్షులు పాతూరి దయాకర్‌గౌడ్ అన్నారు. సోమవారం కొల్చారంలో బీజేపి మండల అధ్యక్షులు పాతూరి దయాకర్‌గౌడ్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు రైతులతో కలిసి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రైతులకు కిసాన్ సమ్మాన్ నిధులు మంజూరు చేసిన నేపథ్యంలో రైతులతో కలిసి సంబరాలు నిర్వహించారు. స్థానిక బస్టాండ్ వద్ద ప్రధాని చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎరువుల కొరత లేకుండా చేశారని, వారి ఖాతాల్లో ప్రతి సంవత్సరం 6 వేల రూపాయలు జమ చేస్తున్నారని తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పిఎం కిసాన్ సమ్మాన్ నిధి విడుదల పట్ల హర్షం

**రామాయంపేట మున్సిపాలిటీ, అక్టోబర్ 17, ప్రభాతవార్త**

ప్రధాని నరేంద్రమోడీ రైతులకు 12 విడత పీఎం కిసాన్ సమ్మాన్ నిధి విడుదల చెయ్యడం పట్ల బిజెపి మండల శాఖా, కిసాన్ మోర్చాల ఆద్వర్యంలో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సోమవారం నాడు వారు వ్యవసాయ శాఖ కార్యాలయం ఆవరణలో రైతులకు మిఠాయిలు పంచి ప్రధాని మోడీకి ధన్యావాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన రాష్ట్రంలో 60 లక్షల మంది రైతులకు ఈ సమ్మన్ నిధి లబ్దిదారులన్నారన్నారు. నరేంద్రమోడీ ప్రభుత్వం రైతులకు పెద్దపీట వేస్తుందని కొనియాడారు. యూరియా రాయితీ ఇస్తుందని, సుమారుగా 3వేల రూపాయలకు వస్తున్న యూరియా బ్యాగ్ రైతులకు కేవలం 260 రూపాయలకే అందిస్తుందన్నారు. కేంద్రం రైతులకు పసల్ బీమా అమలు చేస్తున్నప్పటికీ, మన రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం లేదని అన్నారు. భూసార పరీక్షలకు నిధులు ఇస్తున్నా కూడా రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు భూసార పరీక్షలు నిర్వహించలేదని, రాష్ట్ర ప్రభుత్వం రైతులపైనా కపటప్రేమ చూపిస్తుందని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శివరాములు, ప్రధాన కార్యదర్శి దిలీప్‌కుమార్, కిసాన్ మోర్చా అధ్యక్షుడు సంగయ్య, ఎస్‌సి మోర్చా శ్యాములు, కోశాదికారి రమేష్‌తో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పంట రుణాలను ఏకకాలంలో మాఫీ చేయాలి

**టిపిసిసి సభ్యుడు నరోత్తం**

**సంగారెడ్డి, అక్టోబరు 17, ప్రభాతవార్త:** ఇటీవల కురిసిన వర్షాలతో దెబ్బతిన్న పంటలను టిపిసిసి సభ్యులు వై.నరోత్తం పార్టీ నాయకులు, రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా నరోత్తం మాట్లాడుతూ జహీరాబాద్ నియోజకవర్గం వ్యాప్తంగా 60 వేల ఎకరాల్లో రైతులు పత్తి పంటను సాగు చేశారన్నారు. గత పక్షం రోజులుగా కురుస్తున్న వర్షాలతో 50శాతంకు పైగా సాగవుతున్న పంటలు వర్షాలతో దెబ్బతిన్నాయన్నారు. తెల్లబంగారం నల్లగా మారిందని విచారం వ్యక్తం చేశారు. 48వేల ఎకరాల్లో సోయ పంటను రైతులు సాగుచేశారని, ఎడతెరపి లేకుండా కురిసిన వర్షాలతో పంటలు నీటిపాలయ్యాయని పేర్కొన్నారు. పంటల సాగుకు రైతులు పెట్టిన పెట్టుబడుతు తిరిగి వచ్చే అవకాశాలు కానరావడం లేదని, టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రకటించిన పంట రుణాల మాఫీని ఏకకాలంలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. అకాల వర్షాలతో దెబ్బతిన్న పంటలను అధికారులచే సర్వే చేయించి రైతులకు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకర్, నాయకులు యండి యూసుఫ్, ప్రకాశ్, చెంగల్ జైపాల్, రైతులు పాల్గొన్నారు.

### దంతేరస్ పండుగను సంబురంగా జరుపుకొండి

నాగారం అక్టోబర్17,ప్రభాతవార్త : ఫోన్‌పే గోల్డన్ డేస్ వేడుకల్లో భాగంగా దంతేరస్ కోసం బంగారం,వెండిపై ఉత్సాహపూరితమైన ఆఫర్లను అందిస్తున్నామని అగ్రగామి ఫిన్ టెక్ సంస్థ ఫోన్ పే ప్రకటించింది. వినియోగదారుల ఈ దంతేరస్ ఆఫర్ల నుండి ప్రయోజనం అందుకోవచ్చు బంగారం, వెండిపై క్యాష్ బ్యాక్‌ను పొందవచ్చుని దంతేరస్ పండుగను వినియోగదారులు వేడుకగా జరుపుకోండి అని వెల్లడించింది.

## రాహుల్‌గాంధీ పాదయాత్రను విజయవంతం చేయాలి

**జోగిపేట, అక్టోబర్ 17,ప్రభాతవార్త:** రాహుల్ గాంధీ చేపడుతున్న భారత్ జోడో యాత్ర కొద్దిరోజుల్లో తెలంగాణలోకి ప్రవేశించనున్న సందర్భంగా మాజీ డిప్యూటి సిఎం ఆదేశాలమేరకు జోగిపేటలోని కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో సోమవారం సమేవేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అందోలు-జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో రాహుల్ పాదయాత్ర సమయంలో ఎవరెవరు ఏలాంటి బాధ్యతలు తీసుకుంటారు, ఏ వార్డు నుంచి ఎంతమేర జనాలని యాత్రకు తీసుకువస్తారే విషయాలను కూలంకుషంగా చర్చించారు. ఎట్టిపరిస్థితుల్లో ఈ యాత్రను విజయవంతం చేయా లని కాంగ్రెస్ శ్రేణులకు వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి డాకూరి వెంకటేశం, మాజీ కౌన్సిలర్ ప్రదీప్‌గౌడ్, ప్రస్తుత కౌన్సిలర్లు చిట్టిబాబు, హరిక్రిష్ణగౌడ్, రంగసురేష్‌లతో పాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ బదిలీలు, ప్రమోషన్లు వెంటనే చేపట్టాలి

-టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు సంగయ్య

**పెద్దశంకరంపేట, అక్టోబర్ 17 ప్రభాతవార్త:** ఉపాధ్యాయ బదిలీలు, ప్రమోషన్లను వెంటనే చేపట్టాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు వి.సంగయ్య ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం మూసాపేట్, ఉత్తులూరు, చీలపల్లి పాఠ శాలలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పాఠశాలకు సర్వీస్ పర్సన్లను, విద్యా వలంటీర్లను నియమించాలని, 317 జీవో బాధిత ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని, స్పౌజ్ బదిలీలు వెంటనే చేపట్టాలని, పెండింగ్ బిల్లులకు సంబంధించి డబ్బులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ అధ్యక్షులు కొండల్‌రెడ్డి, రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ యాదగిరి, జిల్లా ప్రధాన కార్యదర్శి పి. వెంకట్రాంరెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ హీరాలాల్, జిల్లా సీనియర్ నాయకులు ఎన్.విజయ్‌కుమార్, ఎం. సంగమేశ్వర్, వెంకటేశం, మారుతి, జిల్లా కార్యదర్శి వై. సుకన్య తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులకు వినూత్నగా విద్యను అందించడమే లక్ష్యం

నాగారం అక్టోబర్17,ప్రభాతవార్త : అతిపెద్ద లైర్నింగ్ ప్లాట్‌ఫారం అన్‌అకాడమి తన ప్లాట్‌ఫారంలో కొత్త ఉత్పత్తి అన్‌అకాడమి కాంపిటేలను పరిచయం చేసింది న అన్‌అకాడమి కాంపిట్ ఆన్‌లైన్ విద్యలో వినూత్న తరహా అనుభవం కాగా విద్యార్థులకు ఇతర లెర్నర్లతో నేరుగా ముఖాముఖి అయ్యే మరియు వారి సన్నాహాలను రియల్ టైమ్‌లో మూల్యాంకనం చేసుకునేందుకు అవకాశం ఇస్తుంది. కాంపిటేతో అన్‌అకాడమి ప్రతి లెర్నర్‌కూ తనదే అయిన ప్రత్యేక రేటింగ్ ఇచ్చే ఏకైక ప్లాట్‌ఫారంగా నిలిచింది. ఈ సరికొత్త ప్రొడక్ట్ గురించి సీఈఓ హేమేశ్ సింగ్ మాట్లాడుతూ...అన్‌అకాడమిలో మేము వరుసగా లెర్నర్లకు ఎక్కువ వినోదం క్రియాశీలకం చేసే వ్యాపారంలో అగ్రగామి ఆవిష్కారాత్మక ఉత్పత్తి అనుభవాలను సృష్టించేందుకు శ్రమిస్తున్నామన్నారు. రానున్న నెలలో కాంపిటేలో సదృఢమైన దుర్బలమైన విషయాలు,మెరుగుపరుచుకోవలసిన విషయాలు తదితర ఇన్‌పుట్‌లను చూపించడం ద్వారా మద్దతు ఇవ్వాలని యోచిస్తున్నట్లు వెల్లడించారు.

## మౌలిక వసతుల మెరుగుకు పెద్దపీట : ప్రకాశ్‌గౌడ్

- రూ.2.కోట్ల 22లక్షల పనులు ప్రారంభం

**నార్సింగి, అక్టోబర్ 17 ప్రభాతవార్త :**

బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్‌లో మౌలిక వసతుల మెరుగుకు పెద్దపీట వేస్తున్నామని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పేర్కొన్నారు. సోమవారం మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్‌తో కలిసి కార్పోరేషన్ పరిధిలోని 6,7,8, 12,21.వార్డులలో రూ.2.కోట్ల 22.లక్షలతో చేపట్టిన సీసీ రోడ్లు, భూగర్భ డ్రైనేజి పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని చేతల్లో చేసి చూపెడుతున్నామన్నారు. చేసేదే చెప్పడం, చెప్పింది చేయడం టీఆర్ఎస్ పార్టీ నాయకులకే చెల్లిందన్నారు. చేతగాని హామీలిచ్చి ముఖం చాటేయడం మాకు రాదని తెలిపారు. ముఖ్యంగా తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించామన్నారు. సీసీ రోడ్లు, భూగర్భ డ్రైనేజి, వీధి దీపాలు, స్మశాన వాటికలు, పార్కులు, జిమ్‌లు వంటి మౌలిక వసతుల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తున్నామన్నారు. అభివృద్ధి విషయంలో ఎక్కడా రాజీ పడడం లేదని, కుల,మత,రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. కార్పోరేటర్లు, అధికారులంతా సమిష్టి నిర్ణయాలు తీసుకొని బండ్లగూడ కార్పోరేషన్‌ను వేగంగా అభివృద్ధి చేస్తుండడం సంతోషంగా ఉందన్నారు. ప్రజలు ఏ చిన్న సమస్య ఉన్నా ముందు స్థానిక కార్పోరేటర్ల దృష్టికి తీసుకెళ్లాలని, వారు స్పందించకుంటే నేరుగా కార్పోరేషన్ కార్యాలయంకు వెళ్లి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ వేణుగోపాల్‌రెడ్డి, సహకార సంఘం అధ్యక్షులు రాందాస్, టీఆర్ఎస్ అధ్యక్షులు గోకరి సురేష్‌గౌడ్, కార్పోరేటర్లు అనితా వెంకటేష్, పద్మావతి పాపయ్య యాదవ్, రాము, సాగర్‌గౌడ్, భూగపాల్‌గౌడ్, సీనియర్ నాయకులు నాగరాజు, గోపాల్, రజాక్, ఖాజా, సుమన్‌గౌడ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ అధ్యక్ష ఎన్నికల్లో ఓట్లు వేసిన సీనియర్ నాయకులు

నార్సింగి, అక్టోబర్ 17 ప్రభాతవార్త : అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడి ఎన్నికలలో రాజేంద్రనగర్ సీనియర్ నాయకులు బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్, ముంగి జైపాల్‌రెడ్డిలు తమ ఓటు హక్కును గాంధీభవన్‌లో వినియోగించుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంను బతికించుకోవడం కోసం ముందు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిని ఓటింగ్ ద్వారా ఎంపిక చేస్తున్నారన్నారు. పార్టీ సీనియర్ నాయకులైన మల్లిఖార్జున్ ఖర్గే, శశీ థరూర్‌లు జాతీయ అధ్యక్షుడి కోసం పోటీ పడ్డారని, స్వేచ్ఛగా కాంగ్రెస్ ప్రతినిధులు తమ ఓటు హక్కును వినియోగంచుకున్నారని వివరించారు. దేశ వ్యాప్తంగా 9,800.మంది పీసీసీ ప్రతినిధులు ఈ ఎన్నికల్లో ఓట్లు వేశారని తెలిపారు. మాకు ఈ ఎన్నికలో ఓటు వేసేందుకు అవకాశం కల్పించిన పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీలో యువరక్తంను ఎక్కించి, పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు సోనియాగాంధీ, రాహూల్ గాంధీలు అనేక సంస్కరణలను తీసుకువచ్చారన్నారు. పార్టీ కోసం పని చేసే వారికే పదవులు ఇస్తూ, భూత్ స్థాయి నుంచి పార్టీని పటిష్ట పరిచి, వచ్చే ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పనిచేసేలా అధిష్టానం పలు కీలక చర్యలు తీసుకుందని తెలిపారు. మునుగోడుతోనే కాంగ్రెస్ పార్టీ విజయాల బాట ప్రారంభమవుతుందని, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి తీరుతుందని జ్ఞానేశ్వర్, జైపాల్‌రెడ్డిలు స్పష్టం చేశారు.

## సిఎం సహాయ నిధితో కార్పొరేట్ వైద్యంను పొందుతున్న పేదలు : ప్రకాశ్‌గౌడ్

నార్సింగి, జూన్ 1 ప్రభాతవార్త : సీఎం సహాయ నిధితో నిరుపేదలు కార్పోరేట్ వైద్యంను పొందుతున్నారని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పేర్కొన్నారు. సోమవారం నార్సింగి మున్సిపల్ పరిధిలోని ఖానాపూర్ గ్రామానికి చెందిన మౌనికకు రూ.29.500, సుశీలకు రూ.36.వేలు, అనంతరెడ్డికి రూ.60.వేల సీఎం సహాయ నిధి చెక్కులను మాజీ ఎంపిపి తలారి మల్లేష్ ముదిరాజ్‌తో కలిసి ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమైక్య పాలనలో పెద్ద జబ్బులు వస్తే నిరుపేదలు దేవుడిపై భారం వేసి బాధపడుతూ ఉండే వారని, స్వరాష్ట్రం వచ్చాక సీఎం కేసీఆర్ అర్హులందరికి సీఎం రిలీఫ్ ఫండ్‌ను అందించి నిరుపేదల ప్రాణాలను కాపాడుతున్నారన్నారు. గతంలో ఉన్న నిధిని రెట్టింపు చేసి నిరుపేదలందరికి కార్పోరేట్ వైద్యం అందించాలని, సకాలంలో అత్యవసర చికిత్సలు అందించాలని సీఎం ఆదేశించారన్నారు. హరీష్‌రావ్ ఆరోగ్యశాఖ మంత్రిగా బాధ్యతలు తీసుకున్న తరువాత సర్కారు దవాఖానాలలో మెరుగైన వైద్యం అందుతుందన్నారు. నిధులను పెంచి అత్యాధునిక పరికరాలు కొని అందుబాటులో ఉంచుతున్నారని, అవసరమైన అన్ని రకాల వైద్య పరీక్షలు చేసేందుకు సైతం మిషనరీలు అందించారన్నారు. బస్తీ దవాఖానాలు నిరుపేదలకు చాలా ఉపయుక్తంగా మారాయని ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ తెలిపారు.

## 20న దివ్యాంగులకు వివిధ ఉపకరణాలు ఉచితంగా అందజేత

**మెదక్ అర్బన్, అక్టోబర్17 ప్రభాతవార్త:** అర్హులైన దివ్యాంగులకు వివిధ ఉపకరణాలు ఉచితంగా అందజేయుటకు ఈ నెల 20న ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు అల్లాదుర్గ్‌లో వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామని జిల్లా సంక్షేమాధికారి బ్రహ్మాజీ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ, వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ, భారత ప్రభుత్వ సామాజిక న్యాయ మరియు సాధికారత మంత్రిత్వ శాఖ సౌజన్యంతో జహీరాబాద్ పార్లమెంట్ నియోజవర్గ పిరిధిలోని అల్లాదుర్గ్, రేగోడ్, పెద్దశంకరంపేట, టేక్మాల్ మండలాల్లోని వికలాంగులకు వివిధ ఉపకరాణలు అందజేయుటకు అర్హులను గుర్తించుటకు ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ముఖ్యంగా మూడు చక్రాల బండ్లు, చంక కర్రలు, కృత్రిమ అవయవాలు, బ్యాటరీతో నడిచే మూడు చక్రాల బండ్లు, అంధుల చేతి కర్రలు, రెండు చక్రాల కుర్చీలు, వాకర్స్, వినికిడి పరికరాలు తదితర వికలాంగులకు అవసరమైన వాటిని గుర్తించి ఎంపిక చేస్తామని ఆమె తెలిపారు. 40 శాతం పైగా వైకల్యం ఉన్న వారు ఇట్టి శిబిరాన్ని సదరం ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డు, ఆధాయ ధృవీకరణ లేదా రేషన్ కార్డు, వైకల్యం కనిపించే విధంగా 33 పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలతో హాజరు కావలసిందిగా ఆమె సూచించారు. అయితే 2017 నుండి 2022 లోపు ఇట్టి ఉపకరణాలు పొందిన వారు అనర్హులని బ్రహ్మాజీ స్పష్టం చేశారు. 80 వాతం వికలాంగత్వం ఉన్న కాళ్లు పనిచేయని వారికి మాత్రమే బ్యాటరీ సైకిల్ పొందుటకు అర్హులని ఆమె తెలిపారు. కావున అర్హులైన పై నాలుగు మండలాల్లోని వికలాంగులు ఈ నెల 20న ఉదయం 10.00 గంటలలోగా సంబంధిత ధృవపత్రాలతో హాజరై తన పేరు, ఫోన్ నెంబర్ నమోదు చేసుకోవాలని బ్రహ్మాజీ సూచించారు.

## సమాచార హక్కు చట్టం కింద వివరాలు ఇవ్వాలి

**కొల్చారం, అక్టోబర్17 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారిని కలిసి రాష్ట్ర పార్టీ సూచనల మేరకు సోమవారం కొల్చారం మండలంకు 2014-15 ఆర్థిక సంవత్సరం నుండి జూన్ 30, 2022 వరకు వివిధ అభివృద్ధి పనులకు గాను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విడుదల చేసిన నిధులు, కాంట్రాక్టర్‌లకు చెల్లించిన బిల్లులు మొత్తం విలువ, చెల్లించాల్సిన బకాయిలు మొత్తం విలువు, గ్రామం సంవత్సరం వారీగా వివరాలు ఇవ్వాలని కొల్చారం మండల బీజేపీ పార్టీ అధ్యక్షులు పాతూరి దయాకర్‌గౌడ్‌తో పాటు బీజేపీ నాయకులు ఎంపీడీవోకు సమాచార హక్కు చట్టం క్రింద వినతి పత్రం ఇవ్వడం జరిగింది.



మెదక్-సంగారెడ్డి ప్రధానరహదారిపై గుంతలను పూడుస్తున్న దృశ్యం

## రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు

**కొల్చారం, అక్టోబర్17 ప్రభాతవార్త:** రోడ్డుప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్ఐ సార శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. మండలంలోని మెదక్-సంగారెడ్డి ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంతలను ఆయా గ్రామాల సర్పంచుల సహకారంతో పూడ్చివేయించనున్నట్లు తెలిపారు. సోమవారం సంగాయిపేట గ్రామ సమీపంలోని కొత్త కాలనీ వద్ద మెదక్-సంగారెడ్డి ప్రధానరహదారిపై ఏర్పడిన గుంతలను సర్పంచి పాశం మానస శ్రీనివాస్‌రెడ్డి సహకారంతో పూడ్చివేయించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ పాశం శ్రీనివాస్‌రెడ్డి, రేషన్ డీలర్ జిల్లా కార్యదర్శి నిజాంపురం ప్రభాకర్ గుప్త, ఆగమయ్య, కాంగ్రెస్ పార్టీ యువత మండల అధ్యక్షుడు దర్జీ రాజు, గ్రామస్థులు, పోలీస్ సిబ్బంది దత్తు, హోంగార్డు నర్సింలు పాల్గొన్నారు.

## రైతుల ఖాతాలో డబ్బులు జమా



మోదీ చిత్ర పటానికి పాలాభిషేకం చేస్తున్న బీజేపి నాయకులు

**చిన్నశంకరంపేట,అక్టోబర్ 17, ప్రభాతవార్త:** రైతులను అన్ని రకాలుగా అదుకుంటూ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న మహనీయుడు నరేంద్రమోదీ అని బిజేపి కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షుడు జనగామా మల్లారెడ్డి తెలిపారు. సోమవారం చిన్నశంకరంపేట మండల కేంద్రంలో కిసాన్ మోర్చ మండల అద్యక్షుడు గణేష్ నాయక్, బిజేపి మండల అధ్యక్షులు పోగుల రాజు ఆద్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం కిసాన్ సమ్మన్ నిధి రైతుల ఖాతాలో జమచేసినందుకు గాను మోదీ చిత్రం పటానికి పాలభిషేకం చేశారు. కిసాన్ ఫసల్ బీమా పథకాన్ని రాష్ట్రంలో అమలు చేస్తే రైతులకు ఎంతో మేలు జరుగుతందని అన్నారు. కార్యక్రమంలో బీజేపి నాయకులు నరేందర్ రెడ్డి, మేడి స్వామి, శంకర్, సయ్యద్, ఎల్లం, యాదగిరి, అశోక్, గోపాల్, స్వామి, మహేష్, నర్సింలు, జాని, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## రక్త, అవయవ దాన గోడపత్రిక విడుదల

**రామాయంపేట, అక్టోబర్ 17, ప్రభాతవార్త :**

లయన్స్ అంతర్జాతీయ సంస్థ, 320 డి ఆద్వర్యంలో రక్త, అవయవ, శరీర దానంల ఆవశ్యకతను ప్రస్తుత పరిస్థితుల్లో, సమాజములో ప్రచార కార్యక్రమంలు నిర్వహిస్తూ, సేకరణకు విశేష కృషి చేస్తున్న జిల్లా చైర్మెన్ లయన్ డాః ఏలేటి రాజశేకర్‌రెడ్డిని నిన్నటి ఆదివారం రాత్రి కొంపల్లిలోని ఓ హోటల్‌లో జరిగిన రెండవ కాబినెట్ సమావేశములో లయన్స్ ఏరియా కోఆర్డినేటర్ లయన్ జి.బాబురావు అభినందించి, సేవలను కొనియాడారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో రక్త, అవయవదానంల ప్రాముఖ్యతలను తెలియజేస్తూ, వివిధ ప్రాంతాల్లో రక్తదాన శిబిరములను నిర్వహిస్తూ, ఆపద సమయంలో మూడు దశాబ్దాలకుపైగా ఆర్తులకు, వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ రక్త, అవయవదానంపై కరపత్రాలు, గోడపత్రికలు, విద్యార్థులకు సెమినార్లు, వ్యాసరచనపోటీలు, వక్తృత్వపోటీలను, లయన్స్ క్లబ్ రామాయంపేట ద్వారా నిర్వహిస్తున్నట్లు గవర్నర్ గాందాని శ్రీనివాస్ రక్త, అవయవదానంపై గోడపత్రిక విడుదల చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ జిల్లా చైర్మెన్‌లు దేమె యాదగిరి, టి.శేషాచారి, ఏరియా ఉపగవర్నర్‌లు లయన్ పి.లక్ష్మి, లయన్ నగేష్ పంపాటి, లయన్ జి.ఆర్. సూర్యారాజ్, నర్సింహారాజ్, సూర్యనారాయణ, విజయారంగతో పాటు వివిధ జిల్లాలలోని కాబెనెట్ సభ్యులు పాల్గొనడం జరిగింది.



రక్త, అవయవదాన గోడపత్రికను విడుదల చేస్తున్న దృశ్యం

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**కౌడిపల్లి, అక్టోబర్ 17, ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదంలో తీవ్రగాయాలై మెరుగైన చికిత్స నిమిత్తం నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన కౌడిపల్లిలో ఆదివారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. కుటుంబీకుల, ఎస్ఐ విట్టల్ కథనం ప్రకారం కౌడిపల్లి గ్రామానికి చెందిన షేక్ ఇస్మాయిల్(54) ఈ నెల 5వ తేదీన ప్రభుత్వ ఆసుపత్రి నుంచి బస్టాడ్ వైపు రోడ్డు క్రాస్ చేస్తుండగా టాటా ఇండికా కారు డ్రైవర్ అజాగ్రత్తగా నడిపిస్తూ ఢీకొనగా తలకు తీవ్ర గాయాలు అయ్యాయని వారు తెలిపారు. వెంటనే 108 సహాయంతో నర్సాపూర్ ఆస్పత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్సనిమిత్తం నిమ్స్ ఆసుపత్రికి తరలించారు. నిమ్స్‌లో చికిత్స పొందుతూ ఆదివారం అర్ధరాత్రి తుదిశ్వాస విడిచినట్లు డాక్టరు తెలి పారు. మృతుడి కుమారుడు షేర్ ఫాజిల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ విట్టల్ తెలిపారు.

## బీఫార్మసీ విద్యార్థి అదృశ్యం

**రామాయంపేట మున్సిపాలిటీ, అక్టోబర్ 17, ప్రభాతవార్త :** పట్టణానికి చెందిన పోచమ్మల సందీప్ అనే బీ ఫార్మసీ విద్యార్థి కనిపించకుండా పోయినట్లు కుటుంబ సభ్యులు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈనెల 14వ తేదీన ఇంటి నుండి బ్యాంకుకు వెళ్లి వస్తానని తిరిగి రాలేదని కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బంధువుల వద్ద వెతికిన ఎక్కడా ఆచూకీ లభించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు. కాగా ఎవరికైనా కనిపిస్తే రామాయంపేట పోలీసులకు సమాచారం ఇవ్వాలని పోలీసులు తెలిపారు.

## వైన్ షాపులను తనిఖీ చేసిన ఎక్సైజ్ అధికారులు

**నిజంపేట, అక్టోబర్ 17, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని వైన్ షాపులను సంగారెడ్డి ఎక్సైజ్ అధికారులు అసిస్టెంట్ కమిషనర్ రఘురాం, ఏఈఎస్ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు వైన్స్ దుకాణాలను తనిఖీ చేస్తున్నట్లు సంగారెడ్డి సీఐ రజిత పేర్కొన్నారు. వైన్ షాపుల పరిసరాలను, స్టాక్ బుక్కులను, మందు క్వాలిటీని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పై అధికారుల ఆదేశాల మేరకు రామాయంపేట సర్కిల్‌లోని చిన్న శంకరంపేట, నిజాంపేట పరిధిలోని మూడు వైన్స్ దుకాణాలను పరిశీలించినట్లు తెలిపారు. దుకాణాల పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రతిరోజు తప్పనిసరిగా షీట్ ఎంట్రీ చేయాలని పేర్కొన్నారు. దుకాణంలో ఎలాంటి అవకతవకలు జరిగిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ విశ్వనాథ్, సిబ్బంది విఠల్, సతీష్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.



వైన్స్‌లో పరిశీలిస్తున్న ఎక్సైజ్ అధికారులు

## న్యాయవాదుల నిరసన



ఆమనగల్లులో నిరసన తెలుపుతున్న బార్ అసోషియేషన్ సభ్యులు

**ఆమనగల్లు, అక్టోబర్17, ప్రభాతవార్త:**
ఆమనగల్లు-కల్వకుర్తి బార్ అసోషియేషన్ సభ్యులు సోమవారం నిరసన తెలిపి విధులను బహిష్కరించారు. అక్టోబర్ 13న ప్రముఖ న్యాయవాది సత్యనారాయణ పట్ల ఊరుకొండ పోలీసులు అగౌరవంగా, చట్ట నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించారని ఆరోపిస్తూ న్యాయవాదులు నిరసన చేపట్టారు. సరైన కారణాలు లేకుండా పోలీసులు సత్యనారాయణతో సంతకం తీసుకోవడాన్ని తప్పుబడుతున్నట్లు న్యాయవాదులు వివరించారు. ఈమేరకు కోర్టు ఆవరణలో బార్ అసోషియేషన్ కార్యాలయం ఎదురుగా అసోషియేషన్ సభ్యులు పెద్దసంఖ్యలో నిరసన తెలిపారు. కార్యక్రమంలో యాదిలాల్, విఎల్ శర్మ, జి. వెంకట్‌గౌడ్, కృష్ణయ్య, ఆర్ సత్యనారాయణ, వస్పుల మల్లేశ్, జె. నరేందర్‌రెడ్డి, జి. నరేందర్‌రెడ్డి, జయంత్‌కుమార్, ఆంజనేయులు, కెవి, రమణ, జెఎల్ఎన్, బీక్యనాయక్, బి.మధు, కె. ఆంజనేయులు ఉన్నారు.

## పోచమ్మతల్లి దేవాలయ నిర్మాణానికి భూమిపూజ



**తలకొండపల్లి అక్టోబర్17,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల పరిధిలోని చీపునుంతల గ్రామంలో శ్రీ పోచమ్మ తల్లి దేవాలయ నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ప్రత్యేక పూజలు చేసిన గడి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా గుడి నిర్మాణానికి స్థలాన్ని ఇచ్చిన దాత ఎర్ర సుదర్శన్ రెడ్డి సర్పంచ్ బండి రఘుపతి సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహేష్,ఉప సర్పంచ్ లక్ష్మీదేవి,వార్డు సభ్యులు బాల కుమార్,పెంటయ్య, నరసింహ,శ్రీశైలం, మల్లేష్,శేఖర్, బ్రహ్మచారి,మాజీ ఉప సర్పంచ్ చెన్నకేశవులు,నాయకులు దేవేందర్, జనార్ధన్ రెడ్డి,వెంకటరాజు రెడ్డి,మధుమోహన్ రెడ్డి,సింహారెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,మహేష్ రాజు,మల్లేష్,జంగయ్య, నరసింహ, కృష్ణయ్య, రమేష్, చెన్నయ్య,శ్రీరాములు, శ్రీశైలం,గిరి, సిలారి,నరేష్, లక్ష్మియ్య,మహిళలు గ్రామస్థులు పాల్గొన్నారు.

### చికిత్సపొందుతున్న గోపాల్‌ను పరామర్శించిన శ్రీనివాస్ యాదవ్

**తలకొండపల్లి అక్టోబర్17,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని జూలపల్లి గ్రామానికి చెందిన బైరపాక గోపాల్ హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట ఆస్పత్రిలో ఆపరేషన్ అయి చికిత్స పొంతుతున్నారు. విషయం తెలుసుకున్న మాజీ ఎంపిపి సిఎల్ శ్రీనివాస్ యాదవ్ హాస్పిటల్‌కి వెళ్లి చికిత్స పొందుతున్న గోపాల్‌ను పరామర్శించి మనోధైర్యం చెప్పారు.డాక్టర్స్‌తో మాట్లాడి మెరుగైన వైద్య అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జూలపల్లి ఆర్ఎంపి డాక్టర్ మహేష్,రాంపూర్ వార్డు మెంబర్ ఆంజనేయులు ,రాంపూర్ గ్రామ యువ నాయకులు రాము,మహేష్,జగన్,తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ జోడో యాత్రను విజయవంతం చేయాలి

### -కాంగ్రెస్ సీనియర్ నేత సూక్య నాయక్

**నందిగామ అక్టోబర్17,ప్రభాతవార్త :** దేశాన్ని ఎకతాటిపైకి తెచ్చేందుకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో పాదయాత్ర ఈ నెల 29వ రోజున షాద్‌నగర్‌కు ప్రవేశిస్తున్న నేపథ్యంలో కాంగ్రెస్ కార్యకర్తలు,ప్రజలు,ప్రజాప్రతినిధులు,అభిమానులు ఉప్పెనలా తరలివచ్చి సంపూర్ణ మద్దతు తెలిపి విజయవంతం చేయాలని నందిగామ మండల కాంగ్రెస్ సీనియర్ నేత ,మేకగూడ వార్డు సభ్యుడు సూక్యనాయక్ పిలుపునిచ్చారు.షాద్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జీ వీర్లపల్లి శంకర్ సారథ్యంలో నిర్వహిస్తున్న జన సమీకరణకు ఊరూర అపూర్వ స్పందన లభిస్తుందన్నారు.కేంద్ర -రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలు ప్రజలను ఇబ్బందుల పాలు చేస్తున్నాయని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే సామాన్య,మధ్యతరగతి ప్రజలకు పూర్తి న్యాయం జరిగిందని పేర్కొన్నారు.

## మురుగు సమస్యకు పరిష్కారం



ప్రతిభనగర్ కాలనీలో మురుగు సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్న కౌన్సిలర్ చెక్కాల లక్ష్మణ్

**ఆమనగల్లు, అక్టోబర్17, ప్రభాతవార్త:**
ఆమనగల్లు మున్సిపాలిటీ 15వ వార్డులోని ప్రతిభనగర్ కాలనీలో నెలకొన్న మురుగు సమస్యను స్థానిక కౌన్సిలర్ చెక్కాల లక్ష్మణ్ చొరవ తీసుకుని పరిష్కారానికి కృషి చేశారు. కాలనీలోని రిషిటాలెంట్ స్కూల్ సమీపంలో అంతర్గత మురుగు కాల్వ సమస్యకు గురైంది. దీంతో గత కొంతకాలంగా మురుగు జాం అయ్యి కంపు కొడుతుంది. సమస్యను కాలనీవాసులు కౌన్సిలర్ చెక్కాల లక్ష్మణ్ దృష్టికి తీసుకురాగా వెంటనే ఆయన జేసిబి యంత్రం సమకూర్చి మున్సిపాలిటీ సిబ్బందితో సమస్యను పరిష్కారించారు. సమస్య పరిష్కారానికి కృషి చేసిన లక్ష్మణ్‌ను కాలనీవాసులు అభినందించారు.

### మునుగోడు ఉప ఎన్నిక ప్రచారానికి తరలిన నాయకులు

**నందిగామ అక్టోబర్17,ప్రభాతవార్త:**
మునుగోడు ఉప ఎన్నికల ప్రచారానికి నందిగామ మండలం చాకలి ధని గుట్ట తండా సర్పంచ్ జెట్టావత్ రాజు నాయక్ ఆధ్వర్యంలో పలువురు ప్రజాప్రతినిధులు,బిఆర్ఎస్ కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివెళ్లారు.మునుగోడు ఉప ఎన్నికలో బిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి మద్దతుగా షాద్‌నగర్ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ ఆదేశాల మేరకు బయలుదేరినట్లు సర్పంచ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ...మునుగోడు ఉప ఎన్నికలో బిఆర్ఎస్ అభ్యర్థి భారీ మేజార్జిటితో గెలవడం ఖాయమని దీమా వ్యక్తం చేశారు. మునుగోడుకు ప్రచారానికి వెళ్లిన వారిలో బిఆర్ఎస్ నాయకులు కిషన్ నాయక్,ఎంపిటిసి రమావత్ రాజు నాయక్,నాయకులు సురేందర్ నాయక్,లక్ష్మణ్ నాయక్,కురువ యాదయ్య,ఎడ్ల వెంకటేష్,రాందాసు నాయక్,తదితరులు ఉన్నారు.



మునుగోడు ఉప ఎన్నిక ప్రచారానికి తరలివెళ్తున్న బిఆర్ఎస్ నాయకులు

## ఓటమి ఎరుగని నాయకుడు ధారాసింగ్



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

**-30 సంవత్సరాలు పాటు కాంగ్రెస్‌పార్టీకి కృషి చేసిన వ్యక్తి**
**-ధారాసింగ్‌కు ఉన్నత స్థానం కల్పించకుంటే పార్టీకి మూకుమ్మడిగా రాజీనామా**
**-ధారాసింగ్ అంటే కాంగ్రెస్, కాంగ్రెస్ అంటేనే ధారాసింగ్**
**-కాంగ్రెస్ మహిళా జిల్లా అధ్యక్షురాలు శోభారాణి**

**పెద్దేముల్, అక్టోబరు 17, ప్రభాతవార్త:**
ఓటమి ఎరుగని నాయకుడిగా 30 సంవత్సరాలు పాటు కాంగ్రెస్‌పార్టీకి విశేష సేవలు అందించిన వ్యక్తి జడ్‌పిటిసి ధారాసింగ్ అని జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు శోభారాణి అన్నారు. ధారాసింగ్‌ను పీసీసీ డెలిగేట్ పదవి బాధ్యతల నుంచి తొలగించినందుకు నిరసనగా మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు గోపాల్ అధ్వర్యంలో సోమవారం పెద్దేముల్ మండల కేంద్రంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు శోభారాణి, వైస్ యంపిపి మధులత, మండలపార్టీ అధ్యక్షుడు గోపాల్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రవీన్‌కుమార్ గుప్తా, న్యాయవాది ఎల్లారెడ్డి, ఉపసర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ లొంక నర్సిములు, మాజీ ఉప సర్పంచ్ గోపాల క్రిష్ణ, రాము నాయక్, పురుషోత్తం మాట్లాడుతూ తాండూరు నియోజకవర్గంలోనే కాంగ్రెస్‌పార్టీకి ధారాసింగ్ వెన్నెముఖ లాంటివాడని,అటువంటి వారిని పదవి భాధ్యతల నుంచి తొలగించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. పార్టీ అధికారంలో ఉన్న, ప్రతిపక్షంలో ఉన్న పార్టీని వీడకుండా ప్రజాసేవే కర్తవ్యంగా పనిచేసిన నాయకుడు ధారాసింగ్ అన్నారు. పార్టీ గడ్డు పరిస్థితిలో ఉన్న ఒంటి చేత్తో కాంగ్రెస్‌ను ముందుకు నడిపిన వ్యక్తి అని అన్నారు. ధారాసింగ్ అంటెనే కాంగ్రెస్, కాంగ్రెస్ అంటేనే ధారాసింగ్ అని,ఆయన వెంబడే తామంతా ఉన్నామని అన్నారు. ధారాసింగ్‌కు పార్టీలో ఉన్నత స్థానం కల్పించకుంటే తామంత కాంగ్రెస్‌పార్టీకి మూకుమ్మడిగా రాజీనామా చేయడానికి సిద్దమేనని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ యంపిటిసి రమేష్, మైపూస్, కోళ్ళ పెంటప్ప, సుధాకర్‌రెడ్డి, భీంలానాయక్, వార్డు మెంబర్ ఫయాజ్, ఎక్బాల్, డివై అరవింద్, ఆనందచారీ, రాజు, ఇందూరు బండెన్న, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో పట్టుదల ఉండాలి

**-చదువుకుంటేనే మంచి భవిషత్**
**-ఇతర దేశాలకు భారత యువత ఆదర్శం**
**-మజీద్‌పూర్ ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థులకు ఆకర్షణీయంగా మారిన వైనం**
**-దత్తత తీసుకున్న ఒప్పో, రౌండ్ టేబుల్ ఇండియా**



మజీద్‌పూర్ ప్రభుత్వ పాఠశాలల ప్రాంగణంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న గ్రామ సర్పంచు ఎస్.మోహన్‌రెడ్డి,పాల్గొన్న ఒప్పో, రౌండ్ టేబుల్ ఇండియా ప్రతినిధులు, ప్రధానోపాధ్యాయులు, తదితరులు

**శామీర్‌పేట, అక్టోబరు 17, ప్రభాతవార్త**
విద్యార్థుల్లో పట్టుదల ఉండాలని, చదువుకుంటేనే మంచి భవిషత్ ఉంటుందని, ఉన్నత చదువులు చదివిన వారు ఇతర దేశాలకు భారతదేశ యువత మార్గదర్శకంగ మారారని మజీద్‌పూర్ గ్రామ సర్పంచు ఎస్.మోహన్‌రెడ్డి అన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా మజీద్‌పూర్ ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు కల్పించి రంగురంగుల అలంకరణలతో పాఠశాలల భవనాలను సుందరీకరణను ఒప్పో, రౌండ్ టేబుల్ ఇండియా వారు సంయుక్తంగ రూపొందించటం ప్రత్యేకతను చాటుకుంది. ఇతర పాఠశాలలకు, పాఠశాల విద్యార్థులకు మజీద్‌పూర్ పాఠశాలల భవనాలు ఆదర్శంగ నిలిచాయి. సోమవారం శామీర్‌పేట మండలంలోని మజీద్‌పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలను దత్తత తీసుకున్న ఒప్పో, రౌండ్‌టేబుల్ ఇండియా ప్రతినిధులు సందర్శించి వాటిని పరిశీలించి విద్యార్థులతో కలిసి పాల్గొన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.మోహన్‌రెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది. మజీద్‌పూర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను, ప్రాథమిక పాఠశాలను వారు అభివృద్ది చేయటంతో పాటు సౌకర్యాలు, వసతులు కల్పించారు. ఒప్పో (ఫోన్స్) కంపెనీ వారి సౌజన్యంతో రౌండ్ టేబుల్ వారు పాఠశాలలను అలంకరణలతో తీర్చిదిద్దటం ప్రత్యేకతను చాటుకుంది. గదుల్లో ఫ్యాన్లు, ఫ్లోరింగ్ మరమ్మతు, డోర్స్, కిటికీలు, కిచ్చెన్‌షెడ్, లైట్లు, త్రాగునీరు, టాయిలెట్స్,మరుగుదొడ్ల, పలు వాటిని అలంకరణలతో ఏర్పాటుతో పాటు పాఠశాల గదులను విద్యార్థులను ఆకర్షించే విధంగ రంగురంగులతో బొమ్మలు, పలు సూక్తులు రాయటం ప్రత్యేక ఆకర్షణీయంగ మారింది. పరిశుభ్రత,పారిశుద్ద్యం అమలు నిరంతరం కొనసాగటానికి గ్రామపంచాయతీ సిబ్బంది అందుబాటులో ఉంచటం జరుగుతుందని గ్రామ సర్పంచు పేర్కొన్నారు. ఈ సందర్భంగ మజీద్‌పూర్ గ్రామ సర్పంచు ఎస్.మోహన్‌రెడ్డి మాట్లాడుతూ మజీద్‌పూర్ గ్రామ ప్రజలకు విద్యను, వైద్యంను సేవలు అందించటానికి దాతలుగా సంస్థల వారు ముందుకు రావటం అదృష్టంగ భావిస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలను, ప్రాథమిక పాఠశాలను ఒప్పో ఫోన్స్ కంపెనీ వారు, రౌండ్ టేబుల్ ఇండియా ఆర్గనైజేషన్ వారు దత్తత తీసుకోవటం, విద్యార్థులను ప్రోత్సహించటం అభినందనీయమన్నారు. అదే విధంగ గ్రామ ప్రజలకు ఆరోగ్య,వైద్య సేవలు అందించటానికి ఆరోగ్య కేంద్రం భవనం నిర్మించి డాక్టర్‌ను ఏర్పాటు చేసి ఆరోగ్యసేవలు అందిస్తున్న వైద్యనాథ్‌ను ప్రశంసించారు. ప్రభుత్వ పాఠశాలల్లో వలంటరీగ టీచర్లను నియమించి వేతనాలు అందించటం జరుగుతుందన్నారు. అదే విధంగ భారతి కూడ సహకరిస్తున్నారని వారి సేవలను ఆయన గుర్తు చేసి సర్పంచు మోహన్‌రెడ్డి దన్యవాదాలు తెలిపారు. గ్రామంలో ఉన్న సీనియర్ సిటిజన్స్ వారు కూడ గ్రామాభివృద్ధికి చేయూత నందిస్తున్నారని సర్పంచు మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. ఒప్పో ప్రతినిధులు చక్రాధర్, చైతన్య, రౌండ్‌టేబుల్ ఇండియా ప్రతినిధి నిర్మల్ మరి కొందరిని, కోఆర్డినేటర్ సహకరించి పిసి ఎస్.రెడ్డిని, ప్రత్యేకంగ ఉండి కృషి చేసిన రమేశ్‌ను, అభివృద్ధికి సహకరిస్తున్న ఉషను, వార్డుసభ్యురాలు నర్మదను గ్రామ సర్పంచు ఎస్.మోహన్‌రెడ్డి సన్మానించారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి అలంకరణలతో ఆదర్శంగ మార్చిన ఒప్పో, రౌండ్‌టేబుల్ ఇండియా వారిని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మోహన్‌రెడ్డి,సంతోషలు అభినందించి దన్యవాదాలు తెలిపారు. విద్యార్థులను ఆకర్షింపజేసే విధంగ పాఠశాల భవనాలను తీర్చిదిద్దిన పరిశుభ్రత, క్రమశిక్షణ, ఉన్నత చదువు ప్రధాన లక్ష్యంగ పనిచేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఒప్పో ప్రతినిధులు, రౌండ్‌టేబుల్ ఇండియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

### వ్యాపార రంగంలో శంకర్‌పల్లి దూసుకుపోతుంది : మంత్రి సబితారెడ్డి



శ్రీలక్ష్మినరసింహా ఎంటర్ ప్రైజెస్‌ను ప్రారంభిస్తున్న మంత్రి, ఎమ్మెల్యే

**శంకర్‌పల్లి, అక్టోబర్ 17, ప్రభాతవార్త :**
వ్యాపార రంగంలో శంకర్‌పల్లి దూసుకుపోతుందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి తెలిపారు. సోమవారం శంకర్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఫత్తేపూర్‌లో శ్రీలక్ష్మినరసింహా ఎంటర్‌ప్రైజెస్‌ను స్థానిక ఎమ్మెల్యే కాలె యాదయ్యతో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... రోజు రోజుకు శంకర్‌పల్లి అభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.... నగరానికి చేరువలో ఉన్న శంకర్‌పల్లిలో బహుళజాతి సంస్థలు ఇక్కడ వ్యాపారాలు పెట్టడానికి ముందుకు వస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో శంకర్‌పల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ సాత విజయలక్ష్మిప్రవీణ్‌కుమార్, ఎంపీపీ డి.గోవర్ధన్‌రెడ్డి, జడ్పీటీసీ గోవిందమ్మగోపాల్‌రెడ్డి, సొసైటి చైర్మెన్ బద్ధం శశిదర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ చిన్న నర్సింలు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్లు రాజునాయక్, మాణిక్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మెన్ బి.వెంకట్‌రాంరెడ్డి, టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కె.గోపాల్, మున్సిపల్ కౌన్సిలర్లు రాధబాలకృష్ణ, శ్వేతపాండురంగారెడ్డి, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు కుర్మ వెంకటేశ్, కైలాష్ తదితరులు ఉన్నారు.

## కురుమలు మొత్తం ఐకమత్యంగా ఉండాలి



సమావేశంలో మాట్లాడుతున్న కురుమ సంఘం నాయకులు

**షాబాద్, అక్టోబర్ 17, ప్రభాతవార్త :**
కురుమలు మొత్తం ఐక్యమత్యంగా ఉండాలని కురుమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సాదానందం తెలిపారు. సోమవారం షాబాద్ మండల కేంద్రంలోని పీఆర్ఆర్ స్టేడియంలో కురుమ సంఘం సమావేశం నిర్వహించారు. కురుమలకు నగదు బదిలీ కింద గొర్రెలను ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. కురుమలు ఐక్యమత్యంగా ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు మద్దూర్ మల్లేశం, జిల్లా కార్యదర్శి సూద యాదయ్య, ప్రధాన కార్యదర్శి రాపోల్ నర్సింలు, ఉపాధ్యక్షులు ప్రభాకర్, కార్యదర్శి క్యామ నారాయణ, కార్యదర్శి సుదర్శన్, బీసీసేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ, బర్క నరేందర్, శివకుమార్, లింగం, నాగేష్, నవీన్, జంగయ్య, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## మహిళపై మానభంగం చేసిన వ్యక్తిపై కేసు నమోదు

**బషీరాబాద్, అక్టోబర్ 17, ప్రభాతవార్త:**
బషీరాబాద్ మండల పరిధిలోని కంసాన్‌పల్లి (బి) గ్రామానికి చెందిన ఓ మహిళ తన కుమారునితో కలిసి మేకలను మేపుకు రావడానికి గ్రామ శివారులో మంగళి నర్సప్ప వ్యవసాయ పొలం వద్దకు వెళ్లి మేకలు మేపుచుండగా అదే గ్రామానికి చెందిన చాకలి ముకుంద అనే వ్యక్తి ఆమె దగ్గరకు వెళ్ళి అసభ్యంగా ప్రవర్తించి ఆమెను మానభంగం చేయడంతో బాధితురాలు ఈ విషయాన్ని తన భర్తకు ఫోన్ ద్వారా తెలుపగా, సోమవారం ఉదయం తన భార్యతో కలిసి భర్త బషీరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేసారు. ఈ మేరకు నిందితుడిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు.

### కోమటిరెడ్డి గెలుపుతోనే మునుగోడుకు మంచి రోజులు

#### -బుక్క వేణుగోపాల్



మునుగోడులో ప్రచారం చేస్తున్న బుక్క వేణుగోపాల్

**శంషాబాద్ అక్టోబర్17,ప్రభాతవార్త :**
మునుగోడు శాసనసభ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని గెలిపిస్తేనే నియోజకవర్గానికి మంచి రోజులు వస్తాయని బిజెపి రాష్ట్ర నాయకులు రాజేంద్రనగర్ నియోజకవర్గం నాయకుడు బుక్క వేణుగోపాల్ పేర్కొన్నారు.సోమవారం మునుగోడు విచ్చేసిన జాతీయ కార్యదర్శి తెలంగాణ బిజెపి కో ఇన్‌చార్జి అరవింద్ మీనన్‌కు ఆయన మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.అనంతరం బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శృతి,ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు,మాజీ ఎంపి రమేష్ రాథోడ్‌తో కలిసి సన్నాక సమావేశాల్లో పాల్గొన్నారు. అనంతరం ఆయన తన అనుచరులతో కలిసి గాంధీనగర్ తండాతో పాటు పలు గ్రామాల్లో ఇంటింటికి తిరిగి రాజగోపాల్‌రెడ్డిని గెలిపించాలని బిజెపి కమలం గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు.

## పల్లె పల్లెకు ప్రచారం చేద్దాం



గోడ పత్రిక విడుదల చేస్తున్న నాయకులు

**కొందుర్గు, అక్టోబర్ 17,(ప్రభాతవార్త):**
అఖిల భారత కాంగ్రెస్ పార్టీ యువ కాయకుడు రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రను పల్లె పల్లెకు ప్రచారం చేద్దామని ఆ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బోరిగె నరేందర్ పిలుపునిచ్చారు. సోమవారం ఆయన కొందుర్గులో భారత్ జోడో యాత్ర గోడ పత్రికను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్యకర్తలందరు అన్ని గ్రామాల మారు మూల పల్లెలకు వెల్లి గోడ పత్రికలను అంటించి ప్రచారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహెందర్, రవీందర్, మల్లయ్య, కృష్ణయ్య, ఆనందం తదితరులు పాల్గొన్నారు.

### టిఆర్ఎస్ ప్రకటనలు అర్ధరహితం : గడల మల్లేష్

**యాచారం, అక్టోబర్ 17 ప్రభాతవార్త**
మండల పరిధిలోని తక్కెళ్లపల్లి గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు భారీగా చేరారని అసత్య ప్రకటనలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గడల మల్లేష్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ నుండి కేవలం నలుగురు కార్యకర్తలు మాత్రమే టిఆర్ఎస్‌లో చేరగా 120 మంది చేరారని అబద్దాలు పేర్కొనడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. దళిత బంధు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇస్తామని ప్రలోభాలకు గురి చేసి బలవంతంగా పార్టీలో చేర్చుకున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై దుష్ప్రచారం చేస్తే టిఆర్ఎస్ నాయకులకు కాంగ్రెస్ పార్టీ తరపున గట్టి సమాధానం చెబుతామన్నారు.

## ఆశావర్కర్లకు చీరల పంపిణీ



ఆశాలకు చీరలు అందజేస్తున్న ఎంపిపి,తదితరులు

**తలకొండపల్లి అక్టోబర్17,ప్రభాతవార్త :** తలకొండపల్లి , గట్టుఇప్పల పల్లి సిహెచ్‌సి మండలంలోని రెండు ఆసుపత్రులలో 57 మంది ఆశవర్కర్లకు ప్రభుత్వ మంచి మంజూరైన చీరల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా ఎంపిపి నిర్మల శ్రీశైలం గౌడ్,వైస్ ఎంపిపి శ్రీనివాస్ రెడ్డిలు హాజరై చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ...గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలకు విద్య వైద్యం తప్పనిసరిగా అందించాలని తలకొండపల్లిలోని ఆస్పత్రిలో పని చేసే డాక్టర్ వేరే ప్రాంతంలో విధులు నిర్వహిస్తూ ఇక్కడ వేతనం తీసుకుంటున్నాడని ఆమె పేర్కొన్నారు.అదే విధంగా గట్టుఇప్పలపల్లి పిహెచ్‌సిలో గత ఐదు నెలల క్రితం బదిలీపై వెళ్లిపోయిన డాక్టర్ పోస్టు ఖాళీ గా ఉండటంతో అక్కడ రోగులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గతం లో అనేక మార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చలనం లేదని ఇప్ప టికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి డాక్టర్ల కొరతను తీర్చి ప్రజలకు మెరుగైన వైద్యం అందేలా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో తలకొండ పల్లి వైద్య అధికారి శారద,సర్పంచ్‌లు లలిత జ్యోతయ్య ,జయమ్మ వెంకటయ్య, నాయకులు అశోక్,రాజశేఖర్,మరియు సూపర్‌వైజర్ మల్లీశ్వరి,రవి కుమార్, హెల్త్ అసిస్టెంట్లు మలయ్య,రాంచంద్రయ్య,ఎఎన్ఎంలు,ఆశావర్కర్స్ ఆస్పత్రి సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

### ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా చెన్నకేశవరెడ్డిని గెలిపించాలి

#### -పిఆర్‌టియుటిఎస్ జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్ యాదవ్



నందిగామలో ఎమ్మెల్సీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు

**నందిగామ అక్టోబర్17,ప్రభాతవార్త :**
ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా సమర్థవంతమైన లిడర్‌గా గుర్తింపు పొందిన గుర్రం చెన్నకేశవరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని రంగారెడ్డి జిల్లా పిఆర్‌టియు టిఎస్ అధ్యక్షుడు కె.గోవర్ధన్ యాదవ్ పిలుపునిచ్చారు. సోమవారం నందిగామ మండల కేంద్రంలో ఎమ్మెల్సీ ఎన్‌రోల్‌మెంట్‌లో భాగంగా ఆయా పాఠశాల ఉపాధ్యాయులు ప్రచారం నిర్వహించారు.గతంలో ప్రాథమిక సభ్యుడిగా,మండల,జిల్లా రాష్ట్ర స్థాయిలో వివిధ హోదాలో పని చేసిన చెన్నకేశవరెడ్డి సేవలను గుర్తించి రాష్ట్ర నాయకులు ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించారన్నారు.పాఠశాలకు ఉచిత కరెంటు ఇవ్వాలని స్కావెంచర్లను అపాయింట్ చేయాలని గోవర్ధన్ యాదవ్ డిమాండ్ చేశారు.నందిగామలో విజయ సాగర్ రాఘవేందర్ అధ్యక్షతన పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు.పాఠశాలలో సమస్యలు కుప్పలు తెప్పలుగా ఉన్నాయని,నాణ్యమైన విద్య అందించి,ప్రాథమిక సౌకర్యాలు కల్పించాల్సిన అవసరముందన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు,ప్రభాస్,రాష్ట్ర సభ్యులు రమేష్ గుప్తా,సొంబుపల్ రెడ్డి రత్నయ్య,రాజేందర్ ,మల్లిఖార్జున్, వివిఎల్ఎం రావు,మురళికృష్ణ,ప్రేం కుమార్,తదితరులు పాల్గొన్నారు.

### సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడిగా గుమ్మడి కురుమయ్య

**తలకొండపల్లి అక్టోబర్17,ప్రభాతవార్త :**
సిఐటియు జిల్లా 3వ మహాసభలు 15,16 తేదిలలో కొత్తూరులో ఘనంగా ముగిశాయి.రాబోయే మూడు సంవత్సరాల కాలంలో సిఐటియు ఆధ్వర్యంలో కార్మిక,శ్రామిక ఉద్యమాల నిర్వహించడానికి 40 మందితో కూడిన నూతన కమిటిని రాష్ట్ర నాయకత్వం ఎన్నుకోవడం జరిగింది.2018 నుండి సిఐటియు తరపున కార్మికుల సమస్యల పైన వారి హక్కుల కోసం అనేక పోరాటాలు నిర్వహిస్తున్న గుమ్మడి కురుమయ్యను వరుసగా రెండవసారి సిఐటియు జిల్లా కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.కడ్తాల్,ఆమనగల్,తలకొండపల్లి ప్రాంతాల నుండి జిల్లా కమిటికి ఎన్నికైన కామ్రేడ్ గుమ్మడి కురుమయ్య పట్ల వివిధ రంగాల కార్మికులు, వ్యవసాయ కార్మిక సంఘం ,కెవిపిఎస్ వివిధ ప్రజాసంఘాల నాయకులు హర్ష వ్యక్తం చేస్తున్నారు.

## హామీలను నేరవేరుస్తున్న ఐక్యత ఫౌండేషన్



సర్పంచ్‌కు చెక్కు అందజేస్తున్న సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి

**తలకొండపల్లి అక్టోబర్17, ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండలంలోని గౌరపల్లి గ్రామంలో పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయం నిర్మాణానికి 5లక్షల రూపాయల హామి ఇచ్చిన ఐక్యత ఫౌండేషన్ సోమవారం సర్పంచ్ అనురాధ నరేందర్ గౌడ్‌లకు ఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి 5లక్షల చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ అనురాధ నరేందర్ గౌడ్,ఉప సర్పంచ్ జల్లెల్ల ఆంజనేయులు,మాజీ ఎంపిటిసి బండారి లక్ష్మయ్య,వీరన్న పల్లి గ్రామ సర్పంచ్ నాగమణి లింగం గౌడ్,సురేష్ రెడ్డి,ఐక్యత ఫౌండేషన్ సభ్యులు చంద్రశేఖర్,నూనె రాఘవేందర్, కొండలు ,జగన్,రమేష్,గ్రామ యువ కులు బలగం శివ,బండారు సురేష్, గుర్రందాతి నరేష్,భాస్కర్ మల్లేష్, పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

The general public hereby informed that **SYED MOHIUDDIN AHMED S/o. SYED FAQRUDDIN** aged about 12 years, Occ: Student, Minor Under Guardianship His Father Syed Faqruddin S/o. Late Syed Mohiuddin aged about 47 years, Occ: Business, both are R/o. House No.8-2-301/A/51, Ibrahim Nagar, Road No. 10 Banjara Hills, Hyderabad., has approached the Shriram City Union Finance Ltd., Miyapur Branch, Hyderabad., by put his document by way of mortgage in respect of Schedule of Property to secure the future Liability towards Loan amount. If any person or person's having any objections, Right, claim, title, interest over the Schedule of Property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned **SYED MOHIUDDIN AHMED S/o. SYED FAQRUDDIN,** and no claim or no objection of any kind thereafter will be entertained.

**SCHEDULE OF THE PROPERTY**

All that the Open Plot No. 34/Part admeasuring 100Sq.Yds., in Survey No.306, in "A1 TOWN SHIP", Situated at Narkhoda Village and G.P., Shamshabad Mandal, Ranga Reddy District., and bounded by: **NORTH** : 30-0 Ft Wide Road. **SOUTH** : Plot No.33. **EAST** : Plot No.25. **WEST** : Plot No.34/Part.

**Sd/-R.VENKATESHWAR RAO**
Advocate
#5-3-29, RamalayamTemple, Kukatpally, Hyderabad-500072.
**Cell: 9391093566, 8519985749.**
Email Id: venkateshwarraoadv@gmail.com

**PUBLIC NOTICE**

It is hereby informed to all the General Public that my client **SRI DIPESH BANKER, S/o. LATE DINESH C. BANKER.** Had lost his Original Document of Sale deed. Co: Deed Bearing Document No. 3348/2008 Pertaining to Plot No: 15, East: Plot No.16, West: by 33' Wide Road, South: Plot LL No.20, North: Plot Nos. 5 & 6 admeasuring 667 Sq. Yds or 557.70 Sq. mtrs in Survey Nos. Hs 276/P, 285/P, 287/ situated at AAPNUGAAM, Pedda Shapur Village, Shamshabad Revenue Mandal, Ranga Reddy District li, and 3504/2007 original Documents belongs to Kumar, D. Vora & others.

If any person undersigned a law abiding citizen. said original as Further the Document of sale deed bearing Document Nos/ 3348/2008 and 3504/2007 shall not be abused or misused or otherwise utilized by unauthorized person. If any unauthorized person makes misuse of it, the same shall not bind my client. Hence, this Public Notice.

**Sd/-K.SHIVA GANESH, (ADVOCATE)**
Annapurna Colony. Uppal, Hyderabad. **Phone: 8686258234**

## పాఠశాలను సందర్శించిన అధికారులు



తండా వాసులతో మాట్లాడుతున్న అధికారులు

**జిల్లెడు చౌదరిగూడ, అక్టోబర్ 17,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని దామరిగిద్దతాండలో గల ప్రాథమిక పాఠశాలను సోమవారం మండల అధికారులు సందర్శించారు. పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయురాలు విధులకు సరిగ్గా హాజరు కాకపోవడం వల్లన విద్యార్థులు వేరే పాఠశాలకు వెళ్లిపోయారు. దీంతో పాఠశాలకు ఉపాధ్యాయురాలు రావడం లేదని తాండ వాసులు తెలిపారు. ఈ మేరకు మండల ఎంపీడీఓ మహేష్‌బాబు, ఎంఈఓ కిష్టారెడ్డి, పెద్ద ఎల్కిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవీందర్‌రెడ్డిలు పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా తాండా వాసులతో సమావేశంలో ఏర్పాటు చేశారు. తండాలోని పిల్లలను పాఠశాలకు పంపించాలని అధికారులు తాండ వాసులకు సూచించారు. ఉపా ధ్యాయురాలు వస్తే తమ పిల్లలను బడికి పంపిస్తామని తెలిపారు. ఇప్పటి నుంచి ఉపాధ్యాయురాలు బడికి వస్తుందని అధికారులు తెలిపారు.

## ఎఫ్ఆర్‌సి ఆధ్వర్యంలో పోడు భూముల సర్వే



**చౌడాపూర్ అక్టోబర్17,ప్రభాతవార్త :** మండల పరిధిలోని మక్త వెంకటాపూర్ గ్రామంలో పోడు భూముల హక్కులు,సమస్యలపై ఏర్పాటైన ఎఫ్ఆర్సి కమిటీ ఆధ్వర్యంలో రైతులతో సభ నిర్వహించి,పోడు భూములు సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించారు.చౌడాపూర్ మండల తహసీల్దార్ అశోక్ కుమార్ మాట్లాడుతూ...పోడు భూముల హక్కులకై దరఖాస్తు చేసుకున్న భూములను సర్వే ల్యాండ్ రికార్డ్స్ డిఐ మరియు అటవీ శాఖ అధికారి ఆధ్వర ంలో సర్వే నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రాందాస్ నాయక్,సర్వే ల్యాండ్ రికార్డ్స్ డిఐ శివ కుమార్,ఎంపిడివో నాగమణి,ఎంపివో కరీముద్దీన్ ,గ్రామ సర్పంచ్ అనిత,ఎంపిటిసి సత్యమ్మ,ఫారెస్ట్ బిట్ ఆఫీసర్ జమీరుద్దీన్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అశోక్,పంచాయతీ కార్యదర్శి మహేశ్వర్ రెడ్డి,నాయకులు శంకర్,వెంకట్,ఎఫ్ఆర్సి కమిటీ సభ్యులు,రైతులు పాల్గొన్నారు.

## కోటమైసమ్మ ఆలయానికి లక్షా21వేల విరాళం



ఆలయ పున:నిర్మాణానికి విరాళం అందజేస్తున్న మురళీమోహన్

**షాద్‌నగర్, అక్టోబర్ 17, (ప్రభాతవార్త) :** దినదినాభివృద్ధి చెందుతున్న షాద్‌నగర్ పట్టణంలోని కోటమైసమ్మ ఆలయా పునర్మిర్మాణానికి భక్తులు తమ విరాళాలను అందజేస్తున్నారు. సోమవారం షాద్‌నగర్ పట్టణానికి చెందిన కాంగ్రెస్ యువనాయకుడు మురళీమోహన్ రూ.లక్షా21వేల విరాళం ఆలయ అభివృద్ధి కమిటీకి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గుడికి, బడికి విరాళాలు అందజేయడం మన అదృష్టమని అలాంటి అవకాశాలను ఎవరూ వదులుకోవద్దని, ప్రతి ఒక్కరు తమకు చేతనైనాంత సహాయం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. దినదినాభివృద్ధి చెంతున్న కోటమైసమ్మ ఆలయానికి తన వంతు సహాయం కొంత విరాళం అందజేయడం చాలా సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు విరాళం అందజేసిన మురళీమోహన్‌ను శాలు వాతో ఘనంగా సన్మానించి అతని కుటుంబ సభ్యులకు ఆ అమ్మవారి ఆశీస్సులు ఎప్పుడు ఉండాలని వారు ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయన అభివృద్ధికమిటీ సభ్యులు బుచ్చిబాబు, జర్నలిస్టు కేపీ, శుక్రవర్ధన్‌రెడ్డి, ప్రదీప్, విజయ్‌కుమార్‌గౌడ్ తది తరులు ఉన్నారు.

## యాలాల మండలంలో ఎంఎస్‌పి బలోపేతానికి కృషి చేయాలి

**-నియోజకవర్గ ఇంచార్జీ ఆనంద్ కుమార్**



మండల ఇంచార్జీలను నియమిస్తున్న ఎంఎస్‌పి నాయకుల దృశ్యం

**యాలాల అక్టోబరు 17,ప్రభాతవార్త :** సోమవారం యాలాల మండల కేంద్రంలో మహాజన సోషలిస్ట్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆ పార్టీ తాండూరు నియోజక వర్గ ఇంచార్జీ పెద్దోళ్ల ఆనంద్‌కుమార్ హాజరయ్యారు.ఈ సందర్భంగ యాలాల మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులను ఎన్నుకోవడం జరిగింది. యాలాల మండల అధ్యక్షులుగా గోరెపల్లి పసుల వెంకటయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అదే విధంగా మండల కో ఇంచార్జీలుగా డప్పు మహేందర్,నర్సి ములు కొప్పులను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఆనంద్‌కుమార్ మాట్లాఉతూ రాబోయో ఎన్నికల వరకు మండలలంలోని అన్ని గ్రామాల్లో ఎంఎస్‌పి కమిటీలను ఏర్పాటు చేస్తామన్నారు.ఎస్సీ,ఎస్టీ,బిసి,మైనార్టీలను కలుపుకొని పార్టీని మండలంలో బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో శేఖర్,నవీన్, అమృతప్ప, మహేష్, భీమప్ప, లక్ష్మప్ప. బాలప్ప, శ్రీనివాస్,అశోక్, నర్సి ములు,సురేందర్,మాణిక్యం తది తరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి తీవ్ర గాయాలు

**- గంట్లవెల్లి వద్ద ఆటో - బైక్ ఢీ**

**షాద్‌నగర్, అక్టోబర్ 17, (ప్రభాతవార్త) :** ఫరూఖ్‌నగర్ మండలం గంట్లవెల్లి గ్రామ శివారులో సోమవారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు అయ్యాయి. మిడ్జిల్ మండలం దోనూర్ గ్రామానికి చెందిన శివ అనే యువకుడు తన బైక్‌పై మధురాపూర్ వైపు వెళుతున్నాడు. గంట్లవెల్లి శివారులో ఎదురుగా వస్తున్న ఆటోను ఢీకొనడంతో శివ తలకు తీవ్ర గాయాలై అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. ఆటోలో ఉన్న ప్రయాణీకులకు సహితం స్వల్ప గాయాలు అయ్యాయి. తన ఫోన్ ద్వార శివ కుటుంబ సభ్యులకు స్థానికులు సమాచారం అందజేశారు. తీవ్ర గాయాలపాలైన శివని అదే ఆటోలో చికిత్స నిమిత్తం షాద్‌నగర్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## సీఐ, కమిషనర్లకు ఇడబ్ల్యుఎస్ నాయకుల సన్మానాలు

**ఘట్‌కేసర్, అక్టోబర్ 17, (ప్రభాతవార్త):** ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన వి.అశోక్‌రెడ్డిని సోమవారం ఇడబ్ల్యుఎస్‌కాలనీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. కాలనీలో శాంతి భద్రతల పరిరక్షణ, సీసీ టీవి కెమెరాల ఏర్పాటు తదితర అంశాలపై సీఐ, నాయకులు చర్చించారు. అనంతరం ఘట్‌కేసర్ మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన పి.వేమనరెడ్డిని వారు సన్మానించి కాలనీలో సమస్యలు, అభివృద్ధిపై చర్చించారు. మున్సిపల్ కార్యాలయంలోని ఆయన చాంబర్‌లో నాయకులు కలిశారు. ఈకార్యక్రమంలో ఇడబ్ల్యుఎస్‌కాలనీ అధ్యక్షులు కేశవపట్నం అంజనేయులు, కార్యదర్శి పి.శశిధరణ్, వర్కింగ్ ప్రెసిడెంట్ దంతాల వెంకటయ్య, నాయకులు .ఎట్టోజీ నాగభూషణం, బర్ల రాధాకృష్ణ, దంతూరి గోపాల్‌గౌడ్, నర్రా పోచయ్య, పిల్లి అశోక్, కె.సత్యనారాయణ, స్వామి వివేకానందయూత్ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్, సురేశ్ తదతరులు పాల్గొన్నారు.



ఘట్‌కేసర్ సీఐ అశోక్‌రెడ్డిని సన్మానిస్తున్న ఇడబ్ల్యుఎస్‌కాలనీ నాయకులు

## తక్కెళ్లపల్లి గ్రామం నుండి టిఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు



టిఆర్ఎస్‌లో చేరికల దృశ్యం

**యాచారం, అక్టోబర్ 17 ప్రభాతవార్త** మండల పరిధిలోని తక్కెళ్లపల్లి గ్రామానికి చెందిన 120 మంది కాంగ్రెస్, బిజెపి నాయకులు, యువకులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో జరిగే అభివృద్ధి పనులను చూసి టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి నాయకత్వాన్ని బలపరిచేందుకు సీనియర్ నాయకులు తల్లారి మల్లేష్, కంబాలపల్లి రేష్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర సమితిలో ఎమ్మెల్యే సమక్షంలో చేరారు. పార్టీలో చేరిన వారిలో ముఖ్యులు కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ యూత్ అధ్యక్షుడు జిట్టే సురేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మారడిపల్లి వెంకట్‌రెడ్డి, శీలం ప్రశాంత్‌రెడ్డి, కంటేకర్ యాదయ్య, దుంపల విష్ణు, ఎస్ గణేష్, జిట్టే యాదయ్య, వివిధ పార్టీలకు చెందిన యువకులు పట్నం శ్రీకాంత్, కాశమళ్ల అనిల్ తదితరులు చేరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు కర్నాటి రమేష్‌గౌడ్, పాశ్చ భాష, జడ్పీటీసి జంగమ్మ యాదయ్య, సుభాని, అబీజ్, ఒరుగంటి యాద య్యగౌడ్, నియోజకవర్గ టిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు జెర్కొని రాజు,కల్లూరి శివ,మండలి గోపాల్, బంటి యూత్ ఫోర్స్ సభ్యులు పాల్గొన్నారు.

# రైతుబంధు పథకాన్ని ప్రభుత్వం పకడ్బందీగా అమలు చేస్తుంది

**- మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు అంజిరెడ్డి**



ప్రతాప సింగారం రైతు వేదిక కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు కొంతం అంజిరెడ్డి తదితరులు.

**ఘట్‌కేసర్ రూరల్, అక్టోబర్ 17, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలంలోని రైతులకు వానా కాలం పంట కింద ఐదు వేల 490 మంది రైతులకు ఐదు కోట్ల 65 లక్షల 91 వేల 425 రూపాయలను రైతు ఖాతాల్లోకి ప్రభుత్వం జమ చేసిందని మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు కొంతం అంజిరెడ్డి తెలిపారు. మండలంలోని ప్రతాప సింగారం రైతు వేదిక కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు బంధు పథకం పకడ్బందీగా అమలు చేస్తుందని అన్నారు. ప్రతి ఎకరాకు పదివేల రూపాయల చొప్పున రైతులకు పంపిణీ చేస్తుందని తెలిపారు. వేసవి కాలం పంటకు ఐదు వేలు, వర్షాకాలం పంటకు ఐదు వేల చొప్పున యేడాదికి పదివేలు రైతు బంధు ద్వారా ప్రభుత్వం పంపిణీ చేస్తుందని తెలిపారు. అంతేకాకుండా రైతులకు రైతు భీమా పథకం ద్వారా మండలానికి దాదాపు 48 మంది రైతులకు రెండు కోట్ల 40 లక్షల రూపాయలు పంపిణీ చేసిందని తెలిపారు. రైతులకు ఉచితంగా 24 గంటల పాటు కరెంటు ఇస్తున్నట్లు తెలిపారు. మండలంలో ఆరు వేల 197 మంది రైతులకు ప్రభుత్వం రైతు బంధు పథకం వర్తింపజేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు కొంతం అంజిరెడ్డి, జిల్లా రైతు బంధు సభ్యులు మంకయ్య, మండల వ్యవసాయ అధికారి బాసీత్ అలీ, ఎవోలు సురేశ్ రెడ్డి, జగదీశ్‌తో పాటు మండలంలోని ఆయా గ్రామాల రైతు బంధు అధ్యక్షులు సుబాష్ రెడ్డి, రాధారపు యాదగిరి, కె. సత్యనారాయణ రెడ్డి, ఎ. బుచ్చిరెడ్డి, పి. బాల్‌రాజ్, ఎం. బాల్‌రెడ్డి, కె. కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# పూడూర్‌కు బస్సులు సక్రమంగా నడపాలని ధర్నా

**మేడ్చల్, అక్టోబర్ 17. ప్రభాతవార్త :** గ్రామానికి బస్సులు నడుపాలని డిమాండ్ చేస్తూ మేడ్చల్ మండలంలోని పూడూర్ గ్రామ సర్పంచ్ బాబు యాదవ్ విద్యార్థులతో కలిసి మేడ్చల్ బస్ డిపో ఎదుట సోమవారం ధర్నా నిర్వయించాడు. గ్రామానికి సక్రమంగా బస్సులు నడుపాలని, విద్యార్థులకు సమయానుకూలంగా బస్సులు వేయాలని ఈ సందర్భంగా సర్పంచ్ ఆరోపిస్తూ బైటాయించాడు. దీంతో అధికారులు వచ్చి సమస్యను పరిష్కరిస్తామని హామి ఇవ్వడంతో ధర్నాను విరమించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాటాడుతూ గతంలో గ్రామానికి వచ్చే బస్సు సర్వీసులను తగ్గించడంతో ప్రజలు, ఉద్యోగస్తులు, విద్యార్థులకు తీవ్ర ఇబ్బందిగా మారిందని అవేదన వ్యక్తం చేశాడు. నిలిపివేసిన బస్సులను తిరిగి ప్రారంభించడంతో పాటువిద్యార్థులకు సమయానుకూలంగా బస్సులను నడుపాలన్నాడు. పూడూర్ చౌరస్తా మీదుగా వేళ్లే బస్సులను గ్రామానికి వచ్చి వెళ్లే విదంగా చూడాలని అన్నాడు. గతంలో పలుమార్లు బస్సు సమస్యలను పరిష్కరించాలని విన్నవించినా పట్టుంచుకోకపోవడంతో ధర్నా చేయాల్సి విచ్చందని ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు స్పందించి తమ గ్రామానికి బస్సు సమస్యలను తీర్చాలని కోరాడు.కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెంకటేష్, వార్డు సభ్యులు శశికుమార్ యాదవ్,మాణిక్యం, శ్రీకాంత్, నాయకులు నాగేష్, మహేందర్, లక్ష్మణ్ యాదవ్, అజయ్ యాదవ్, విద్యార్థులు పాల్గొన్నారు.



మేడ్చల్ బస్ డిపో ముందు ధర్నా నిర్వహిస్తున్న పూడూర్ గ్రామ సర్పంచ్ బాబు యాదవ్, విద్యార్థులు

## బ్రిడ్జి నిర్మాణం చేయండి

**-అదనపు కలెక్టర్ తిరుపతి రావుకు విరేష్ వినతి**



రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్‌కు వినతీ పత్రాన్ని అందజేస్తున్న ఉప్పరిగూడ టిఆర్ఎస్ నాయకులు

**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 17, ప్రభాతవార్త:** నాగర్జునా సాగర్ ప్రదానరహదారి నుండి ఉప్పరిగూడ గ్రామానికి బ్రిడ్జిని నిర్మాంచాలని మాజి మండల అధ్యక్షులు బోసుపల్లి వీరేష్ రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్‌కు సోమవవారం వినతీ పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం పెద్ద చెరువు నిండి బారీగా నీరు ప్రవహించడంతో ఉప్పరిగూడ గ్రామానికి రాకపోకలు నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.ప్రజల రాకపోకలు వీలుగా బ్రీడ్జి నిర్మాణం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు మడుపు వెంకటేష్,ఒరుగంటి రాములు,బుట్టి మహేందర్(జూ.కేసిఆర్),కొంగరి శ్రీకాంత్,నరాల జంగయ్య,ప్రశాంత్ తదితరులున్నారు.

## గోపిగడ్డ పంచాయతీని అందరి సహకారంతో అభివృద్ధి చేస్తా

**షాబాద్, అక్టోబర్ 17, ప్రభాతవార్త :** గోపిగడ్డ పంచాయతీని అందరి సహకారంతో అభివృద్ధి చేస్తామని షాబాద్ జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి తెలిపారు. గ్రామానికి చెందిన వర్య శ్రీనివాస్, ఉపసర్పంచ్ శివగౌడ్, సీనియర్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, వార్డు సభ్యులు శంకర్‌రెడ్డిలు తదితరులు అవినాష్‌రెడ్డిని కలిసి తమ సమస్యను వివరించారు. ఇటీవల కురిసన భారీ వర్షాల వల్ల మల్లారెడ్డిగూడ గ్రామం నుంచి గ్రామానికి వెళ్లేదారి గుంటల మయమైందని రాకపోకలకు ఇబ్బందిగా మారిందన్నారు.అలాగే గ్రామంలో అంతర్గత మురుగు కాల్వల నిర్మాణాలు, సీసీ రోడ్లు, పంచాయతీ భవనం అవసరమన్నారు. ప్రసు_తం వర్షాలు తగ్గిన వెంటనే రోడ్డుకు మరమ్మత్తులు చేయిస్తామన్నారు. మరో రూ.10లక్షల నిధులు అందరి సహకారంతో కేటాయిస్తామన్నారు. గ్రామంలో యూజీడీల నిర్మాణాలకు రూ.5లక్షల నిధులు కేటాయించామన్నారు. మరో రూ.10లక్షల నిధులు అందరి సహకారంతో కేటాయిస్తామన్నారు. పొలారం మీదుగా బీటీ రోడ్డు నిర్మాణాలకు కృషి చేస్తామన్నారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ శ్రీనివాస్‌గౌడ్, కేసారం సర్పంచ్ శ్రీరామ్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ వెంకట్‌రెడ్డి, గ్రామస్థులు సత్తయ్యగౌడ్, జంగారెడ్డి తదితరులు ఉన్నారు.



రోడ్డు పనులను పరిశీలిస్తున్న జడ్పీటీసీ

## బుగ్గ జాతర పనులను పరిశీలించిన సర్పంచ్



బుగ్గ జాతర పనులను పరిశీలిస్తున్న ఆరుట్ల గ్రామ సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి

**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 17, ప్రభాతవార్త:** ఆరుట్లలో ఈ నెల 8వ తెదీ నుండి 23వ తెదీ వరకు జరగబోయే బుగ్గరామలింగేశ్వర జాతర పనులను సర్పంచ్ కొంగర విష్ణువర్దన్‌రెడ్డి సోమవవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్తీక మాసంలో అమవాస్య నుండి పౌర్ణమి వరకు జరిగే ఈ జాతర ఎంతో ప్రాముఖ్యత కలిగిందన్నారు.ఈ సంవత్సరం వర్షాలు బాగా కురవడంతో నీటి ప్రవాహం ఎక్కువగా ఉందని దీంతో ప్రజలు ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని ఆశాబావం వ్యక్తం చేశారు. అందుకు అనుగూనంగా ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని అన్నారు.కార్యక్రమంలో ఉపసర్పంచ్ పాండాల జంగయ్య,కార్యదర్శి వెంకటేశం,వార్డు సభ్యులు గాలమ్మ,మోహన్ రెడ్డి, వెంకటేష్,మల్లేష్,భాష తదితరులున్నారు.

# ఎమ్మెల్సీ ఓటరు నమోదుపై టీఎస్‌యూటీఎఫ్ అవగాహన



సమావేశంలో మాట్లాడుతున్న సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బందెప్ప

**కొడంగల్,అక్టోబర్ 17ప్రభాతవార్త** ఉపాద్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా టీఎస్‌యూటీఎఫ్ ఉపాద్యాయ సంఘం అద్వర్యంలో కొడంగల్ మండలంలో ఓటరు నమోదుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బందెప్ప అద్వర్యంలో మండలంలోని పెద్దనందిగామ, హస్నాబాద్,పర్సాపూర్,హుస్సేన్‌పూర్,గుండ్లపల్లి తదితర గ్రామాల్లో ఉపాద్యాయ ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు సంభందించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగంలో సహితం ప్రైవేటీకరణను చొప్పించే విధంగా తమ విధానాలను కొనసాగించడం హేయమైన చర్య అని అభివర్ణించారు.కాంట్రీబ్యూటరీ పెన్షన్ విధానాలను తక్షనమే రద్దు చేసుకోవాలని అన్నారు.ఐక్య ఉద్యమాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయమన్నారు.కార్యక్రమంలో సంఘం నాయకులు ముత్యప్ప,బసప్ప,అశోక్,శ్రీనివాస్,అంజునాయక్ తది తరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం



మోడి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బిజెపి నాయకులు

**శంషాబాద్ అక్టోబర్17,ప్రభాతవార్త :** ప్రధాన మంత్రి కిసాన్ సమాన్ యోజన పథకం కింద 12వ విడతలో 16వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాల్లో జమ చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోడి చిత్రపటానికి పెద్దతుప్పర గ్రామంలో రైతులు బిజెపి నాయకులు క్షీరాభిషేకం చేశారు.భారతీయ జనతా పార్టీ శంషాబాద్ మండల శాఖ అధ్యక్షుడు పెద్దతుప్పర సర్పంచ్ చిటికెల వెంకటయ్య ఆధ్వర్యంలో సోమవారం రైతులు ప్రధా నమంత్రి నరేంద్రమోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి నరేంద్ర మోడీ నాయకత్వం వర్ధిల్లాల్లి బిజెపి జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా చిటికెల వెంకటయ్య మాట్లాడుతూ...నరేంద్ర మోడీ ప్రధాన మంత్రి అయిన తర్వాత రైతుల సంక్షేమం కోసం పేద ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలను రూపొందించారని తెలిపారు.మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా రైతు ల అకౌంట్లో ప్రధానమంత్రి కిసాన్ సమాన్ యోజన పథకం నిధులను జమ చేయడం జరుగుతుందని వెంకటయ్య అన్నారు. నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం దేశ రక్షణ కోసం సరిహద్దులో జవాన్ల సంక్షేమం కోసం ఇటు దేశానికి వెన్నెముక అయిన రైతన్నల కోసం ప్రభుత్వం చేస్తున్న కృషి అనితర సాధ్యం అన్నారు.కార్యక్రమంలో మండల బిజెపి ప్రధాన కార్యదర్శి వెంకటేష్ చారి, పంచాయతీ సభ్యులు కృష్ణ గౌడ్, శౌ రెడ్డి, శంకరయ్య యాదవ్, బూత్ కమిటీ అధ్యక్షుడు కార్యకర్తలు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

## పశువులకు లంపి వైరస్ నివారణకై టీకాలు



**చౌడాపూర్ అక్టోబర్ 17,ప్రభాతవార్త :** పశుశులు,ఆవులకు లంపి స్కిన్ వైరస్ వ్యాపిస్తుండడంతో వైరస్ నివారణకు పశువులకు టీకాలను వేశారు.మండల కేంద్రంలో వెటర్నరీ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పశువులకు మరియు ఆవులకు లంపి వైరస్ నివారణకై టీకాలను వేసి,పశువుల యజమానులకు లంపి వ్యాధి నివారణకు తీసుకోవాల్సి న జాగ్రత్తల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో చౌడాపూర్ ఎంపిటిసి శంకర్, వార్డు సభ్యులు అశోక్,రామకృష్ణ,రైతులు బాలయ్య, అంజయ్య, రమేష్,బోయిని నరేష్,ఆంజనేయులు శేఖర్ పాల్గొన్నారు.

## పెదవేడు సర్పంచ్‌పై కలెక్టర్‌కు ఫిర్యాదు



జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేస్తున్న పెదవేడు గ్రామస్థులు

**షాబాద్, అక్టోబర్ 17, ప్రభాతవార్త :** గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండని సర్పంచ్ మాకొద్దని షాబాద్ మండలం పెదవేడు గ్రామస్థులు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ.... గ్రామ ప్రజలకు అందుబాటులో సర్పంచ్ ఉండడం లేదని, సర్పంచ్‌తో పాటు పంచాయతీ కార్యదర్శి కూడా అందుబాటులో ఉండడంలేదన్నారు. గ్రామసమస్యలపై ఎప్పుడు ఫోన్ చేసి స్పందించడంలేదని, గ్రామంలో అభివృద్ధి పనులు కుంటుపడ్డాయన్నారు. కావున సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్‌పై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

## ఏఐసీసీ ఎన్నికల్లో ఓటు వేసిన పిసిసిసి ప్రతినిధి ఎండీ.యూసుఫ్



ఏఐసీసీ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించు కుంటున్న పీసీసీ ప్రతినిధి

**కొడంగల్,అక్టోబర్ 17ప్రభాతవార్త** అల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ అద్యక్ష ఎన్నికల్లో కొడంగల్ పట్టణానికి చెందిన కాంగ్రెస్ మండల పార్టీ మాజీ అద్యక్షులు,టీపీసీసీ ప్రతినిధి ఎండీ.యూసుఫ్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.సోమవారం హైద్రాబాద్‌లోని గాంధీభవన్‌లో జరిగిన అద్యక్ష ఎన్నికల్లో ఓటును సద్వినియోగం చేసుకున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు తనకు కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం కల్పించిన టీపీసీసీ అద్యక్షులు రేవంత్‌రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డిలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. సామాన్య కార్యకర్తలు,నాయకులకు ప్రాధాన్యత కల్పించడం హర్షించదగ్గ విషయమన్నారు.అలాగే పార్టీ నియోజకవర్గ నాయకులు,కార్యకర్తలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## రైతులు నూనె దినుసుల పంటలపై దృష్టి పెట్టాలి

**షాబాద్, అక్టోబర్ 17, ప్రభాతవార్త :** రైతులు నూనె దినుసుల పంటలపై దృష్టి పెట్టాలని శాస్త్రవేత్తలు డాక్టర్ సతీష్ కుమార్, డాక్టర్ ప్రసాద్‌లు తెలిపారు. సోమవారం మండల పరిధిలోని ముద్దెంగూడలో సేవా స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో భారతీయ నూనెగింజల పరిశోదన స్థానం రాజేంద్రనగర్, హైదరాబాద్ వారి సహకారంతో ముద్దెంగూడలో ఏర్పాటు చేసిన సుగుణమాల రైతు ఉత్పత్తిదారుల కంపెనీలోని రైతులకు 150 మంది రైతులకు ఒక్కొక్కరికి ఒక ఎకరానికి కుసుమ యాజమాన్యంపై ముఖ్యంగా తెలుళ్ల నివారణకు తీసుకోవాల్సి న జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అనంతరం ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ సమ్మేళన్ కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రసంగాన్ని ప్రత్యేక్షంగా వీక్షించారు. ఈకార్యక్రమంలో మేనేజర్ రత్నాకర్, ఏవో వెంకటేశం, ఎస్బీఐ మేనేజర్ సరస్వతి, సర్పంచ్ జయమ్మసుదర్శన్, మాజీ ఎంపీపీ కూర వెంకటయ్య, మాజీ సర్పంచ్ రాజు, గ్రామస్థులు లింగం, నర్సింలు, మల్లారెడ్డి, పాపిరెడ్డి, యాదిరెడ్డి, ముద్దెంగూడ, గొల్లూర్‌గూడ, బొబ్బిలిగామ, కొమరబండ, తిర్మలాపూర్ గ్రామాల రైతులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న శాస్త్రవేత్త సతీష్‌కుమార్